

స్మార్ట్ స్ట్రీట్

త్వరలో నగరానికి స్మార్ట్‌స్ట్రీట్ వెండర్ మార్కెట్లు రానున్నాయి. ఇందుకోసం మున్సిపల్ కార్పొరేషన్ కసరత్తు చేస్తోంది. ఈ షాపులను ఆకర్షణీయంగా తయారుచేసి నగరంలోని వీధి వ్యాపారులకు కేటాయిస్తారు. తద్వారా ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా ఉండటంతో పాటు వీధి వ్యాపారుల నుంచి ఉత్పన్నమయ్యే చెత్త సమస్యకు పరిష్కారం లభిస్తుంది. నగరంలోని ఆర్టీసీ వర్క్‌షాపు రోడ్డులో ఉన్న వీఎంసీ స్థలంలో ఈ మార్కెట్‌ను ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. నిధులు కూడా కేటాయించారు.

నగరంలో ఏర్పాటుకు వీఎంసీ కసరత్తు

- ఆర్టీసీ వర్క్‌షాపు రోడ్డులో స్థలం కేటాయింపు
- 40 షాపులు ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు
- సాధారణ నిధులు రూ.1.80 కోట్లు విడుదల
- పట్టణ స్థానిక సంస్థల వాటా రూ.1.16 కోట్లు
- ఎంపిక చేసిన వీధి వ్యాపారులకు అవకాశం

(ఆంధ్రజ్యోతి, విజయవాడ సిటీ) : నగరంలోని ప్రధాన రహదారులతో పాటు సాధారణ వీధులన్నీ వీధి వ్యాపారులతో నిండిపోతున్నాయి. దీనికి చెక్ పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ స్ట్రీట్ వెండర్ మార్కెట్ల ఏర్పాటుకు సిద్ధమైంది. ఈ తరహా మార్కెట్లు ఇటీవల నెల్లూరులో ప్రారంభమయ్యాయి. రాష్ట్ర పురపాలక శాఖ ఆదేశాలతో నగరంలోనూ వీటిని అందుబాటులోకి తీసుకురానున్నారు. విశాలమైన మైదానంలో ఆహ్లాదకర వాతావరణాన్ని సృష్టించి వినియోగదారుడికి అన్ని వస్తువులు ఒకే ప్రాంతంలో సమకూర్చడమే ఈ మార్కెట్ ప్రధాన లక్ష్యం. కంటైనర్లలో ఈ దుకాణాల ఏర్పాటు జరుగుతుంది. ప్రభుత్వ ప్రమాణాలకు అనుగుణంగా ఆహార, వస్తు విక్రయాలు జరుగుతాయి.

గుర్తింపు పొందిన వీధి వ్యాపారులతోనే..

వీఎంసీ అధికారులు నిర్వహించిన సర్వేలో నగరవ్యాప్తంగా 24 వేల మంది వీధి వ్యాపారులు ఉన్నట్లు నిర్ధారణైంది. వీరిలో ఇప్పటికే 20 వేల మందికి గుర్తింపు కార్డులు అందజేశారు. అందరికీ ఓ ప్రాంతాన్ని కేటాయించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. వీరిలో అర్హులైన వారికే స్మార్ట్ స్ట్రీట్ వెండర్ మార్కెట్‌లో స్థలాన్ని కేటాయిస్తారు.


ఆర్టీసీ వర్క్‌షాపు రోడ్డులో..

నగరంలోని ఆర్టీసీ వర్క్‌షాపు రోడ్డులో ఉన్న వీఎంసీ స్థలంలో ఈ మార్కెట్‌ను ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. వినియోగదారులు కంటైనర్లపై కూర్చుని ఆహారం తీసుకునేలా తీర్చిదిద్దుతారు. ఆహార ఉత్పత్తులతో పాటు వస్తు సామగ్రి, నిత్యావసరాలన్నీ ఈ మార్కెట్‌లో అందుబాటులో ఉంటాయి. ప్రస్తుతం 40 షాపులను ఏర్పాటు చేస్తున్నట్లు వీఎంసీ ప్రకటించింది. ఇందుకోసం వీఎంసీ రూ.1.80 కోట్లు కేటాయించింది. పట్టణ స్థానిక సంస్థలు (యూఎల్‌బీ) రూ.1.16 కోట్లు వెచ్చించాల్సి ఉంటుంది. రూ.60 లక్షలు బ్యాంకుల నుంచి రుణం పొందవచ్చు. మెప్మా రూ.4 లక్షలు కేటాయించింది. రోజుకు 12.96 కిలో వాట్ విద్యుత్‌ను ఉత్పత్తి చేసేలా ప్రతి కంటైనర్‌పై సోలార్ పలకలను, ప్రకటన బోర్డులను ఏర్పాటు చేస్తారు. మహిళలు, వెనుకబడిన వర్గాలు, దివ్యాంగులకు దుకాణాల ఏర్పాటులో ప్రాధాన్యత ఇస్తారు. వ్యాపారులకు శిక్షణ, మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించడం మెప్మా బాధ్యత. స్విగ్గీ, జొమాటో వంటి ఈ-కామర్స్ భాగస్వామ్యం ఈ మార్కెట్‌కు ఉంటుంది.

మెగా బెజవాడ

75 గ్రామాల విలీనంతో మరోసారి గ్రేటర్ ప్రతిపాదనలు

- 500 చదరపు కిలోమీటర్లకు పైగా విస్తరణకు అవకాశం
- గతంలో 45 గ్రామాలు.. తాజాగా మరో 30 కలిపి..
- మైలవరం, గన్నవరం, పెనమలూరు మండలాల్లోని గ్రామాలు కూడా..
- తాడిగడప, కొండపల్లి మున్సిపాలిటీలు రద్దేనా?
- ప్రభుత్వానికి చేరిన కొత్త ప్రతిపాదనలు
- ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయమే తరువాయి



మెగా విజయవాడ విస్తరణ దిశగా అడుగులు పడుతున్నాయి. ఉమ్మడి కృష్ణాజిల్లాలో మొత్తం 75 గ్రామాలతో గ్రేటర్ ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. ఈ ప్రతిపాదనలు ప్రభుత్వానికి చేరాయి. దీనిపై ముఖ్యమంత్రి స్థాయిలో నిర్ణయం తీసుకోవటమే మిగిలి ఉంది.

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో గ్రేటర్ విజయవాడ దిశగా అడుగులు పడ్డాయి. అప్పట్లో 45 గ్రామాలను విజయవాడలో విలీనం చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదించగా, పంచాయతీల నుంచి తీర్మానాలు తీసుకున్నారు. నాలుగైదు తప్ప దాదాపు అన్ని పంచాయతీలు గ్రేటర్‌లో విలీనానికి సానుకూలంగా తీర్మానాలు చేసి పంపాయి. ఆ సమయంలో ఎన్నికలొచ్చాయి. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ గ్రేటర్ విజయవాడ కాకుండా.. విలీన ప్రతిపాదిత జాబితాలో ఉన్న గ్రామాలను కొన్నింటినే కలుపుతూ మున్సిపాలిటీలుగా చేసింది. అమరావతి రాజధానిపై ఉన్న కోపాన్ని విజయవాడ నగరాభివృద్ధిపై చూపించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తిరిగి గ్రేటర్ విజయవాడను తెరపైకి తెచ్చింది. పంచాయతీ ప్రతినిధులు కూడా గ్రేటర్ విజయవాడ గురించి ప్రశ్నిస్తుండటంతో ఎంపీ కేశినేని శివనాథ్ ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా ప్రతిపాదనలు పంపించమనటంతో జిల్లా యంత్రాంగం కసరత్తు చేసింది. మునిసిపల్ కమిషనర్‌తో చర్చించి గత ప్రతిపాదనలను పరిశీలించిన మీదట మరో 30 పంచాయతీలను కొత్తగా గ్రేటర్ పరిధిలోకి తీసుకొచ్చారు. కొత్తగా మైలవరం, గన్నవరం, పెనమలూరు మండలాలను పూర్తిగా విలీనం చేయాలని ప్రతిపాదించారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

మొత్తం 75 పంచాయతీలు

గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో మొత్తం 45 పంచాయతీలను గ్రేటర్ విలీన ప్రతిపాదన జాబితాలోకి తీసుకొచ్చారు. వీటిలో కానూరు, పోరంకి, తాడిగడప, యనమలకుదురు, పెనమలూరు, గంగూరు, గోసాల, ఈడుపుగల్లు, పునాదిపాడు, కంకిపాడు, వేల్పూరు, ఉప్పులూరు, రామవరప్పాడు, ప్రసాదంపాడు, ఎనికేపాడు, నిడమానూరు, దొనె ఆత్కూరు, గూడవల్లి, కేసరపల్లి, వెంకటనరసింహాపురం, అజ్జంపూడి, బుద్ధవరం, గన్నవరం, వెదురుపావులూరు, సావారుగూడెం, జక్కులనెక్కలం, రామచంద్రాపురం, పురుషోత్తపట్నం, బీబీగూడెం,

మిగతా 8లో..

● 500 చదరపు కిలోమీటర్ల పరిధి పెంచేలా..

ప్రస్తుతం విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 61.88 చదరపు కిలోమీటర్ల పరిధిలో ఉంది. గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో 45 గ్రామాలను విలీనం చేసి అదనంగా 341.82 చదరపు కిలోమీటర్ల పరిధిని కలిపి మొత్తంగా 403.7 చదరపు కిలోమీటర్ల పరిధికి పెంచాలని నిర్ణయించారు. తాజాగా మరో 30 గ్రామాలను పెంచటం ద్వారా 500 చదరపు కిలోమీటర్ల పైబడి గ్రేటర్ విజయవాడ పరిధిని పెంచేందుకు ఆస్కారం ఏర్పడింది.

హైలెవల్ వంతెన కట్టలేరా?

● వినగడప వద్ద వంతెన కూలి ఏడేళ్లు ● రహదారి మరమ్మతులతో సరి..



- ప్రభుత్వాలు మారుతున్నా పట్టని నేతల తీరు
- అంచనాలు పంపినా మంజూరుకాని నిధులు
- ఇబ్బందులు పడుతున్న తెలుగు రాష్ట్రాల ప్రజలు
- ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని వినతి
- వంతెన నిర్మిస్తే అనేక గ్రామాలకు ఉపయోగం

8లో

గంపలగూడెం మండలం వినగడప వద్ద కట్టలేరుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం లేక స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాలకు చేరుకోవాలంటే అదనంగా మరో 30 కిలోమీటర్లు ప్రయాణం చేస్తూ నరకయాతన అనుభవిస్తున్నారు. వంతెన వరదలకు కూలి ఇప్పటికి ఏడేళ్లు పూర్తయింది. వరద వచ్చిన ప్రతిసారీ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోని సుమారు 25 గ్రామాల ప్రజల రాకపోకలు నిలిచిపోతున్నాయి. వినగడప ఎగువ నుంచి మండల కేంద్రమైన గంపలగూడేనికి చదువుకునేందుకు వచ్చే విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.



దుర్గమ్మ సేవలో నటుడు శ్రీకాంత్

ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మను బుధవారం నటుడు శ్రీకాంత్ దర్శించుకున్నారు. ఆలయ ఉద్యోగులు ఆయనకు స్వాగతం పలికి దర్శనం కల్పించారు. వేద పండితులు ఆశీస్సులు అందజేశారు. అర్చకులు అమ్మవారి శేషవస్త్రం, లడ్డూ ప్రసాదం, చిత్రపటం ఇచ్చారు.
- ఇంద్రకీలాద్రి

మత్తుతో మేలే..!



వైద్యరంగంలో కీలకంగా అనస్థీషియా

నేడు ప్రపంచ అనస్థీషియా దినోత్సవం

10లో



22న దుర్గమ్మకు గాజుల అలంకారం

8లో

గొల్లపూడి మార్కెట్‌లో విజిలెన్స్ దాడులు

- రూ.36 లక్షల విలువైన విదేశీ సిగరెట్ల బండిల్స్ స్వాధీనం

స్వచ్ఛమైన గాలికోసం..

- 18న క్లీన్ ఎయిర్ థీమ్‌తో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర
- పర్యావరణహిత దీపావళిని జరుపుకొందాం: కలెక్టర్

10లో

మెట్రో భూ సేకరణకు అడుగులు

ఉమ్మడి కృష్ణాజిల్లాలో 70 ఎకరాల గుర్తింపు


- చకచకా సోషియో ఎకనమిక్ సర్వే
- ఈ నెలాఖరులోపే భూసేకరణ నోటిఫికేషన్‌కు సన్నాహాలు
- ఈ నెలలోనే మెట్రో టెండర్ల ఖరారు



(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : మెట్రో రైల్ ప్రాజెక్టుకు భూ సేకరణ దిశగా ఎన్టీఆర్, కృష్ణా జిల్లా యంత్రాంగాలు అడుగులు వేస్తున్నాయి. ఎన్టీఆర్ జిల్లాలో 9, కృష్ణాజిల్లాలో 61 ఎకరాల భూములను సేకరించేందుకు అధికారులు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ (ఏపీఎంఆర్‌సీ) ఇచ్చిన భూ ప్రతిపాదనల మేరకు భూములను గుర్తించారు. మెట్రో ప్రాజెక్టు కోసం తీసుకునే భూములకు సంబంధించి సోషియో ఎకనమిక్ ఇంపాక్ట్ సర్వే నిర్వహించారు. ఈ సర్వే ప్రాతిపదికన భూములు, భవనాలు, చెట్లు, ఇతర వాటికి ఎంత నష్టం జరుగుతుందో అంచనా వేయటంతో పాటు భవిష్యత్తులో జరిగే సామాజిక మార్పులను కూడా తెలుసుకున్నారు. ఈ నెలాఖరులోపే నివేదిక వచ్చే అవకాశం ఉంది. ఆ సమయానికే

మిగతా 8లో..

లెక్కలేనంత లిక్కర్



● ఇబ్రహీంపట్నం నకిలీ మద్యం తయారీ కేంద్రంలో భారీగా సరుకు

- లీటర్లలో మద్యం, టన్నుల్లో స్పిరిట్.. ఆశ్చర్యపోయిన అధికారులు
- ఫినాయిల్ ముసుగులో తెలంగాణా నుంచి సరఫరా
- ఒక బాటిల్ తయారీకి రూ.22, అమ్మింది రూ.99కు..
- గతనెలలో బార్‌ను దక్కించుకున్న జనార్దనరావు
- అప్పటి వరకు ఉన్న బార్‌ను వదిలేసుకుని..
- రెండో నోటిఫికేషన్‌లో అనూహ్యంగా దరఖాస్తు
- బార్ ఏర్పాటుకు జోగితో పాటు ఓ టీడీపీ నేత సహకారం

లీటర్లకొద్దీ మద్యం. టిన్నులకొద్దీ స్పిరిట్. ఇబ్రహీంపట్నంలోని అద్దేపల్లి జనార్దనరావు ఏర్పాటుచేసిన నకిలీ మద్యం తయారీ కేంద్రంలో లభించిన సరుకు ఇది. ఇంత సరుకుతో ఎన్నో కేసుల నకిలీ మద్యాన్ని తయారు చేయవచ్చు. అసలు అన్ని నకిలీ మద్యం కేసులను జనార్దనరావు ఏం చేయాలనుకున్నాడు అనే ప్రశ్న ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఈ సరుకును నెల, రెండు నెలల్లో అమ్మడం సాధ్యం కాదని ఎక్సైజ్ వర్గాలు భావిస్తున్నాయి. సిండికేట్‌లో ఉన్న మద్యం దుకాణాలకు సరఫరా చేయాలని జనార్దనరావు ప్రణాళికలు రూపొందించుకున్నాడని తెలుస్తుండగా, ఇంత భారీగా సరుకు లభించడంతో ఎక్సైజ్ అధికారులు తలలు పట్టుకుంటున్నారు.

ఆంధ్రజ్యోతి-విజయవాడ : అద్దేపల్లి జనార్దనరావు ఒకేసారి నకిలీ మద్యం తయారీని ప్రారంభించలేదు. ముందుగా నాన్ డ్యూటీ పెయిడ్ మద్యాన్ని సరఫరా చేశాడు. వైసీపీ హయాంలో మద్యం దుకాణాలన్నీ ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిచాయి. బార్‌లు మాత్రమే ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో ఉండేవి. ఆ ఐదేళ్లు ఊరూపేరు లేని బ్రాండ్లతో మద్యం సరఫరా అయ్యేది. పైగా మద్యం ధర దేశంలోని అన్ని రాష్ట్రాల కంటే అధికంగా ఉండేది. దీంతో జనార్దనరావు

మిగతా 8లో..

హైలెవల్ వంతెన కట్టలేరూ?



కట్టలేరు డైవర్షన్ రహదారిలో రాకపోకలు సాగిస్తున్న ప్రజలు

వినగడపవద్ద 'కట్టలేరు' వంతెన వరదలకు కూలి ఇప్పటికి ఏడేళ్లు పూర్తయింది. ఇది అధికారులు, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా ఉంది. ఏడేళ్లుగా కట్టలేరు వాగు వరద వచ్చిన ప్రతిసారీ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల సుమారు 25 గ్రామాల ప్రజల రాకపోకలు నిలిచిపోతున్నాయి.

- వినగడప వద్ద వంతెన కూలి ఏడేళ్లు
- రహదారి మరమ్మతులతోనే సరిపెడుతున్న పాలకులు
- ప్రభుత్వాలు మారుతున్నా పట్టని నేతల తీరు
- అంచనాలు పంపినా మంజూరుకాని నిధులు
- ఇబ్బందులు పడుతున్న తెలుగురాష్ట్రాల ప్రజలు

(గంపలగూడెం-ఆంధ్రజ్యోతి)

కట్టలేరుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామాలకు చేరుకోవాలంటే అదనంగా మరో 30 కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి వస్తున్నది. ముఖ్యంగా వ్యాపారులు, రైతులు, వ్యవసాయ కూలీలు నష్టపోతున్నారు. వినగడప ఎగువనుంచి మండల కేంద్రమైన గంపలగూడెంకు చదువుకునేందుకు వచ్చే విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.

వరదల్లో కొట్టుకుపోయిన రెయిలింగ్

1977 సంవత్సరంలో నాటి ఆర్అండ్బీ శాఖామంత్రి చనుమోలు వెంకట్రావు హయాంలో కట్టలేరు వాగుపై లోబ్రిడ్జి నిర్మాణం జరిగింది. కట్టలేరు ఖమ్మం జిల్లా, పెనుబల్లి మండలం లంకాసాగర్ ఎగువనుంచి ప్రవహిస్తు నందిగామ మండలంలో పెండ్యాల వద్ద మునేరులో కలిసి కృష్ణానదికి చేరుతుంది. వరదలు వచ్చిన ప్రతిసారి వినగడప వద్ద, తిరువూరు మండలంలోని సుమారు ఐదు వాగులు ఈ ప్రాంతంలో కట్టలేరులో కలుస్తుండటంతో, వాగులో నీటి ప్రవాహం మరింత ఉధృతంగా మారుతుంది. 25 సంవత్సరం క్రితం లోలెవల్ బ్రిడ్జి రెయిలింగ్‌లు వరదలకు కొట్టుకుపోయాయి. 2018 ఆగస్టులో భారీ వరదలకు లోబ్రిడ్జితో పాటు సమీపంలోని ఎత్తిపోతల పథకం, గంపలగూడెం తాగునీటి పైపులైన్లు కొట్టుకుపోయాయి.

ఏడేళ్లుగా తాత్కాలిక మరమ్మతులే..

వరదలకు రెయిలింగ్ కొట్టుకుపోవడంతో అప్పటి టీడీపీ ప్రభుత్వంలో అధికారులు, తాత్కాలికంగా డైవర్షన్ రహదారి నిర్మించి రాకపోకలు పునరుద్ధరించారు. అనంతరం హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.13కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశారు. 2019లో వైసీపీ ప్రభుత్వం వచ్చినా.. రహదారి మరమ్మతులు మినహా బ్రిడ్జినిర్మాణం చెపట్టలేదు. 2023 మార్చి 17న, వైఎస్ఆర్ విద్యాదీవెన పథకాన్ని ప్రారంభించేందుకు అప్పటి సీఎం జగన్మోహన్‌రెడ్డి తిరువూరు పర్యటన సందర్భంలో వినగడప హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.26 కోట్లు మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. గత ఏడాది ఎన్నికల ముందు బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి జీవో విడుదల చేసి నిధులు మంజూరు చేయకుండా, టెండరు లేకుండా, అప్పటి ఎంపీ కేశినేని నాని బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన శిలాఫలకం ఆవిష్కరించి వెళ్లారు.

కూటమి ప్రభుత్వం కనికరించేనా..

2024 సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రాగానే ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ఈ అంశాన్ని అసెంబ్లీలో ప్రస్తావించి, నిధులు మంజూరు చేయాలని కోరారు. మరోసారి రూ.30 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధంచేసి ఆర్అండ్బీ శాఖ అధికారులు ఉన్నతాధికారులకు పంపించారు. సాంకేతికంగా అన్ని అనుమతులు వచ్చాయని, బ్రిడ్జి నిర్మాణం చేపడతామని ఎమ్మెల్యే చెబుతున్నా.. ఆచరణలో ఎంతవరకు సాధ్యం అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వరదలు వచ్చిన ప్రతిసారి టీడీపీ నేతలు సొంత నిధులతో డైవర్షన్ రహదారి మరమ్మతుపనును నిర్వహిస్తున్నారు. ఇప్పటికైనా బ్రిడ్జి నిర్మాణం చెపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



గాజుల అలంకారంలో దుర్గమ్మ(ఫైల్)

22న దుర్గమ్మకు గాజుల అలంకారం

ఇంద్రకీలాద్రి, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : దీపావళి పండుగ వెళ్లిన తరువాత యమద్వితీయ నాడు ఈ నెల 22న ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మ గాజుల అలంకారంలో దర్శనమివ్వనున్నారు. హిందూ సంప్రదాయంలో కట్టు, బొట్టుకు ఎంతో ప్రాధాన్యముంది. దుర్గాదేవికి గాజుల అలంకరణ ముఖ్యమైనది. ఇది శ్రేయస్సు, దైవిక స్త్రీ శక్తిని సూచిస్తుంది. అమ్మవారికి గాజుల అలంకారం చేయడం ఒక ఆచార పద్ధతిలో వస్తున్నది. దసరా మహోత్సవాలలో అమ్మవారిని 11రోజుల పాటు దర్శించుకుని మురిసిన భక్తులకు గాజుల అలంకార దర్శనంతో మరింత భక్తి ప్రపత్తులను పెంపొందిస్తుంది. యమ ద్వితియనాడు మహిళలు తమ పుట్టింటివారి నుంచి ఆశీస్సులు తీసుకుంటారు. ఇదేక్రమంలో భక్తుల ఇలవేల్పు కనకదుర్గమ్మకు గాజులు సమర్పించి ఆశీస్సులు పొందుతారు. ఈ అలంకరణ విశ్వశక్తిని సూచిస్తుంది. దేవస్థానంలో యమద్వితీయనాడు గాజుల అలంకారంలో అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్దఎత్తున తరలివస్తారు. అందుకు తగ్గవిధంగా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.



హుండీల ఆదాయం లెక్కిస్తున్న సిబ్బంది

సుబ్బారాయుడి హుండీ కానుకలు రూ.97.50 లక్షలు

మోపిదేవి : మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి భక్తులు సమర్పించిన కానుకలు, హుండీల ద్వారా రూ.97,50,092 ఆదాయం సమకూరినట్లు ఈవో దాసరి శ్రీరామ వరప్రసాదరావు తెలిపారు. బుధవారం దేవస్థానం ప్రాంగణంలో స్వామి కానుకల హుండీల ఆదాయం లెక్కింపు దేవదాయశాఖ అధికారుల పర్యవేక్షణలో జరిగింది. 97రోజులకుగాను హుండీల లెక్కింపులో రూ.97,50,092 నగదు, కేజీ 450 గ్రాముల వెండి, 41 గ్రాముల 431 మిల్లీగ్రాముల బంగారం, అమెరికన్ డాలర్లు 87, ఆస్ట్రేలియన్ డాలర్లు ఐదు వచ్చాయన్నారు.



నిమ్మకూరులో అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ బాలాజీ

నిమ్మకూరు అభివృద్ధికి పనిచేయండి

- కృష్ణా కలెక్టర్ బాలాజీ

పామర్రు, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ స్వగ్రామమైన నిమ్మకూరులో అభివృద్ధి పనులు వేగంగా పూర్తిచేసేందుకు అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. మండల పరిధిలోని నిమ్మకూరు గ్రామ సచివాలయంలో బుధవారం అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామంలోని శ్రీబుద్దేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.1.10 కోట్ల నిధుల వినియోగంపై అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు. అనంతరం శిథిలావస్థకు చేరిన ఏపీఆర్‌జేసీ గురుకుల కళాశాల, పాఠశాల హాస్టల్, తరగతి గదుల భవనాలను పరిశీలించారు. డీఎంహెచ్‌వో వెంకట్రావ్, ఎన్ఆర్‌జీఎస్ ఏపీఎం సురేష్, గ్రామ సర్పంచ్ పి.దుర్గాశ్రీనివాస్, టీడీపీ మండలాధ్యక్షుడు కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, కృష్ణాడెల్టా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ వల్లూరిపల్లి గణేష్, దేవదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ నూతక్కి. సాంబశివరావు, పీఆర్ అర్అండ్‌బీ ఈఈలు సుధాకర్‌గౌడ్, లోకేశ్వరరావు, విద్యుత్‌శాఖ ఈఈ గోవిందరావు, డీవైఈవో పద్మారాణి, ఏపీఆర్‌జేసీ పాఠశాల, కళాశాలల ప్రిన్సిపాల్స్ లక్ష్మీకుమారి, బ్రాహ్మణేశ్వరి, ఆశా డీడీ సురేష్, ఎంపీడీవో జ్యోతి, తహసీల్దార్ రవికాంత్, ఏవో శివనాగరాణి పాల్గొన్నారు.



ప్రదర్శనను తిలకిస్తున్న అతిథులు

సిద్ధార్థలో ఆకట్టుకున్న ఇన్నోవేషన్ ఎక్స్‌పో

- విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలు పెరగాలి
- టెక్ మహేంద్ర ఇంజనీరింగ్ హెడ్ చల్లా వివేకానంద్

కానూరు, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : విజయవాడ కానూరులోని సిద్ధార్థ డీమ్డ్ యూనివర్సిటీలో బుధవారం ఇన్నోవేషన్ డే వేడుకలు వైభవంగా జరిగాయి. వర్సిటీ, ఇనిస్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్(ఐఐసీ) సంయుక్త ఆధ్వర్యంలో భారత రత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన ఇన్నోవేషన్ ఎక్స్‌పోలో దేశవ్యాప్తంగా వివిధ కళాశాలలు, విశ్వవిద్యాలయాల విద్యార్థులు అభివృద్ధిచేసిన 390 మోడల్స్‌ను ప్రదర్శించారు. ప్రదర్శనలో ఉంచిన వినూత్న ఆలోచనలు, సాంకేతిక ప్రతిభ, సమస్యల పరిష్కార నైపుణ్యాలకు సంబంధించిన మోడల్స్ ఆకట్టుకున్నాయి. విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలు పెంపొందాల్సిన అవసరం ఎంతైనా ఉందని టెక్ మహేంద్ర ఇంజనీరింగ్ సర్వీసెస్ టాలెంట్ డెవలప్‌మెంట్ అండ్ ఇండియా గ్రోత్ ఆఫీసర్, హెడ్ (హైదరాబాద్) చల్లా వివేకానంద్ అన్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల ఆలోచనలు దేశానికి సాంకేతిక, సామాజిక ప్రగతికి తోడ్పాటునందించాలని విజ్ఞప్తి చేశారు. జ్యోతి ప్రజ్వలన చేసిన కాగ్నిజెంట్ టెక్నాలజీస్ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల క్యాంపస్ హైరింగ్ సీనియర్ మేనేజర్ జితేందర్ సింగ్ మాట్లాడుతూ, విద్యార్థులు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తమ ఆవిష్కరణలను అభివృద్ధి చేయాలని సూచించారు. ఎస్ఏజీటీఈ అధ్యక్షుడు ఎం.రాజయ్య, కార్యదర్శి పి.లక్ష్మణరావు మాట్లాడుతూ, విద్యార్థులు అబ్దుల్ కలాం ప్రేరణతో సృజనాత్మకత, ఆవిష్కరణల దిశగా ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమంలో వర్సిటీ వైస్‌చాన్సలర్ పి.వెంకటేశ్వరరావు, వీసీ ఏవీ రత్నప్రసాద్, రిజిస్ట్రార్ ఎం.రవిచంద్‌తో పాటు పలువురు ఫ్యాకల్టీ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అక్రమ నిర్బంధంపై విచారణ జరపండి

- భార్యాభర్తలను అక్టోబరు 28న అరెస్ట్ చేశారా? నవంబరు 1న అరెస్ట్ చేశారా తేల్చండి
- ఎస్పీ స్థాయి అధికారితో విచారణ రెండునెలల్లో పూర్తి చేయాలి
- హైకోర్టు ధర్మాసనం కీలక ఉత్తర్వులు

అమరావతి, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): విజయవాడ ఆర్టీసీ కాలనీలో నివాసం ఉంటున్న రెడ్డిగౌతమ్, లోచని దంపతులకు సంబంధించి 2019లో దాఖలైన హెబియస్ కార్పస్ పిటిషన్‌లో హైకోర్టు ధర్మాసనం కీలక ఉత్తర్వులు ఇచ్చింది. అక్రమ నిర్బంధం ఘటనకు సంబంధించి ఐవో/అసిస్టెంట్ పోలీస్ కమిషనర్(విశాఖపట్నం, ద్వారక సబ్ డివిజన్)ఆర్‌వీఎస్ఎన్ మూర్తి 2021 డిసెంబర్ 2న ఇచ్చిన నివేదికను రద్దు చేసింది. దంపతుల అరెస్ట్ వ్యవహారాన్ని ఎస్పీ ర్యాంక్ తగ్గని అధికారితో తాజాగా విచారణ జరిపి, రెండునెలల్లో నివేదిక సమర్పించాలని ఆదేశించింది. రెడ్డిగౌతమ్, లోచని దంపతులను 2019అక్టోబరు 28న అరెస్ట్ చేశారా? లేక నవంబర్ 1న అరెస్ట్ చేశారా? అనే విషయాన్ని తేల్చాలంది. అలాగే దర్యాప్తు అధికారి అక్టోబర్ 28న విజయవాడ-విశాఖ మధ్య రెడ్డి గౌతం అద్దెకు తీసుకున్న ప్రైవేటు వాహనంలో ప్రయాణించారా? లేదా? అనే విషయాన్ని కూడా తేల్చాలంది. గౌతమ్ దంపతులను నవంబర్ 1న అరెస్ట్ చేశామని దర్యాప్తు అధికారి చెబుతున్నారని, వారి అరెస్ట్ గురించి అక్టోబర్ 30న పత్రికల్లో వార్తలు ప్రచురించారని గుర్తు చేసింది. విచారణలో ఈ విషయాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలని స్పష్టం చేసింది. నివేదిక అందిన అనంతరం చట్టనిబంధనలు ఉల్లంఘించిన పోలీస్ అధికారుల విషయంలో తాజాగా ఉత్తర్వులు జారీ చేయాలని విశాఖపోలీస్ కమిషనర్‌ను ఆదేశించింది. విచారణాధికారి నివేదిక, పోలీస్ కమిషనర్ చర్యలపై అభ్యంతరం ఉంటే వాటిని హైకోర్టులో సవాల్ చేసేందుకు రెడ్డిగౌతమ్, లోచని, రెడ్డి గోవిందరావులకు స్వేచ్ఛనిచ్చింది. హెబియస్ కార్పస్ పిటిషన్‌లో న్యాయవాది ఇస్మాయిల్ ఇంటికి వెళ్లి స్టేట్‌మెంట్ రికార్డు చేసిన వ్యవహారంలో విజయవాడ సైబర్‌సెల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె.శివాజీపై విజయవాడ పోలీస్ కమిషనర్ ఈ ఏడాది ఏప్రిల్ 15న జారీచేసిన క్రమశిక్షణ చర్యల ఉత్తర్వులపై అసంతృప్తి వ్యక్తంచేస్తూ వాటిని రద్దు చేసింది. ఎస్ఐ ఫాతిమా సీఐ శివాజీ పర్యవేక్షణలో పనిచేశారనే విషయాన్ని పరిగణనలోకి తీసుకొని క్రమశిక్షణ విషయంలో తాజాగా నిర్ణయం తీసుకోవాలని పోలీస్ కమిషనర్‌కు సూచించింది. కోర్టుఉత్తర్వులు అందినరెండు వారాల్లో తాజా ఉత్తర్వులు జారీచేయాలని స్పష్టం చేసింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఆర్.రఘునందనరావు, జస్టిస్ టీసీడీ శేఖర్‌తో కూడిన ధర్మాసనం ఇటీవల తీర్పు ఇచ్చింది.

తన కుమారుడు రెడ్డిగౌతమ్, కోడలు ఇ.లోచనిలను విజయవాడ, ఆర్టీసీ కాలనీలోని తమ ఇంటి వద్దనుంచి గుర్తుతెలియని వాహనంలో 2019 అక్టోబర్ 28న విశాఖ 4వ పట్టణ పోలీస్ స్టేషన్ పోలీసులు తీసుకెళ్లి అక్రమంగా నిర్బంధించారని, వారిని విడుదల చేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ రెడ్డి గోవిందరావు 2019 అక్టోబర్ 31న హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే వాజ్యం విచారణ సందర్భంగా రెడ్డి గౌతమ్, లోచనిలను 2019 నవంబర్ 1న విశాఖలోని చోడవరం వద్ద అరెస్ట్ చేసినట్లు పోలీసులు కోర్టుకు నివేదించారు. వ్యాజ్యాన్ని ఉపసంహరించుకోవాలని విజయవాడ పటమట పోలీస్‌స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్, రైటర్ తమ న్యాయవాది ఇస్మాయిల్ పై ఒత్తిడి చేశారని పిటిషనర్ కోర్టుకు తెలిపారు. నవంబర్ 7న విజయవాడ పోలీసులు తన నివాసంలోకి అక్రమంగా ప్రవేశించి సోదాలు చేశారని, తన స్టేట్‌మెంట్ నమోదు చేశారని న్యాయవాది ఇస్మాయిల్ అఫిడవిట్ దాఖలు చేశారు. పరస్పర భిన్నవాదనలు, విరుద్ధ ఆరోపణలు నేపథ్యంలో ఈ మొత్తం వ్యవహారం పై విచారణ జరిపి నివేదిక సమర్పించేందుకు సీనియర్ సివిల్ జడ్జిని నియామించాలని విశాఖ జిల్లా ప్రధాన న్యాయమూర్తిని ధర్మాసనం ఆదేశించింది. ఘటన పై విచారణ జరిపిన విశాఖ ఏడవ అదనపు సీనియర్ సివిల్ జడ్జి 2021 జనవరి 12న నివేదిక సమర్పించారు. సెల్ టవర్ సిగ్నల్‌ను పరిశీలిస్తే దర్యాప్తు అధికారి ఎస్.బాబు, హెడ్ కానిస్టేబుల్ బి.రమణ 2019అక్టోబర్ 28న విజయవాడ నుండి విశాఖకు ప్రైవేటు కారులో ప్రయాణం చేసినట్లు స్పష్టమౌతుందని నివేదికలో పేర్కొన్నారు. అయితే కారులో రెడ్డి గౌతమ్, లోచనిలు ప్రయాణించారా?లేదా అనేది స్పష్టత ఇవ్వలేదు. అడ్వొకేట్ ఇస్మాయిల్ ఇంటికి విజయవాడ పోలీసులు వెళ్లి స్టేట్‌మెంట్ రికార్డు చేసింది వాస్తవమేనని నిర్ధారించారు. ఈ నివేదికను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం అక్రమ నిర్బంధం ఘటనకు సంబంధించి ఐవో/అసిస్టెంట్ పోలీస్ కమిషనర్(విశాఖపట్నం, ద్వారక సబ్ డివిజన్)ఆర్‌వీఎస్ఎన్ మూర్తి 2021 డిసెంబర్ 2న ఇచ్చిన నివేదికను రద్దు చేసింది. దంపతుల అరెస్ట్ వ్యవహారాన్ని ఎస్పీ ర్యాంక్ తగ్గని అధికారితో తాజాగా విచారణ జరపాలని , రెండునెలల్లో నివేదిక సమర్పించాలని ఆదేశించింది.

3 లక్షల ఇళ్లకు త్వరలోనే ప్రారంభోత్సవం

- హౌసింగ్ ఎండీ అరుణ్‌బాబు వెల్లడి

అమరావతి, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని పేదలందరికీ అన్ని సౌకర్యాలతో కూడిన పక్కా గృహాలు నిర్మించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టుదలగా ఉన్నారని, ఆయన ఆశయానికి అనుగుణంగా మూడు లక్షల గృహాలను పూర్తి చేసి, త్వరలోనే సీఎం చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయిస్తామని రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ కొత్త ఎండీ పి.అరుణ్‌బాబు చెప్పారు. బుధవారం ఆయన విజయవాడలోని హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం సంస్థలోని వివిధ విభాగాల అధికారులతో సమావేశమై పేదల ఇళ్ల నిర్మాణంలో పురోగతిపై సమీక్షించారు. కార్పొరేషన్ చీఫ్ ఇంజనీర్ జయరామాచారి, సీజీఎం అన్నపూర్ణ, జనరల్ మేనేజర్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామికవేత్తల సమస్యలు పరిష్కరిస్తా: శుభం బన్సల్

అమరావతి, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : పారిశ్రామికవేత్తల సమస్యలు తెలుసుకుని పరిష్కరించడానికి కృషి చేస్తానని రాష్ట్ర పరిశ్రమలశాఖ నూతన డైరెక్టర్ శుభం బన్సల్ హామీ ఇచ్చారు. బుధవారం మంగళగిరిలోని ఏపీఐఐసీ భవన్‌లో ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కొత్తగా నెలకొల్పే పరిశ్రమలకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేసి పారిశ్రామిక పురోగతికి బాటలు వేస్తానని చెప్పారు.

పైడమ్మ, పల్లోటి లే అవుట్లలో మౌలిక సదుపాయాలు కల్పించండి

- అధికారులకు కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశం

పెడన, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పైడమ్మ, పల్లోటి లే అవుట్లలో అన్ని మౌలి క సదుపాయాలు కల్పించాలని అధికారులను కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశించారు. పైడమ్మ, పల్లోటి లే అవుట్లలో నిర్మించిన గృహాలతో పాటు నిర్మాణంలో ఉన్న గృహాలను ఆయన పరిశీలించారు. పైడమ్మ లే అవుట్‌లో 888 గృహాలు మంజూరు కాగా 614 ఇళ్లు పూర్తయ్యాయని, 274 ఇళ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని కలెక్టర్‌కు గృహ నిర్మాణ సంస్థ ఏఈ మాధవి వివరించారు. ఈ లే అవుట్‌లోని గృహాల లబ్ధిదారులు రోడ్లు, డ్రెయిన్లు, తాగునీటి సమస్యలను పరిష్కరించాలని కోరారు. అనంతరం పల్లోటి లే అవుట్‌ను కలెక్టర్ పరిశీలించి అక్కడి గృహాలను పరిశీలించారు. ఈ లే అవుట్‌లో 660 గృహాలు మంజూరు కాగా 395 పూర్తయ్యాయని, 265 వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని ఏఈ మాధవి వివరించారు. ఈ లే అవుట్‌లోని లబ్ధిదారులు వీధి దీపాలు, చోరీలు, ముంపు సమస్యలను ప్రస్తావించారు. సమస్యలు పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గృహ నిర్మాణ సంస్థ జిల్లా అధికారి పోతురాజు, టి.వి.బుచ్చిబాబు, మునిసిపల్ కమిషనర్ ఎల్.చంద్రశేఖరరెడ్డి, తహసీల్దార్ అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

వైభవంగా గంగానమ్మ, పోతురాజు విగ్రహాల గ్రామోత్సవం

గుడ్లవల్లేరు, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : గుడ్లవల్లేరులో వంద సంవత్సరాల ఘన చరిత్ర కల్గిన గంగానమ్మ అమ్మవారి దేవాలయం జీర్ణోద్ధరణ, ఆలయ పునఃనిర్మాణం నిర్వహించనున్న నేపథ్యంలో బుధవారం అమ్మవారి నూతన విగ్రహాన్ని గ్రామోత్సవం కన్నుల పండుగ గా నిర్వహించారు. తమిళనాడు కు చెందిన మహాబలిపురంలో గంగానమ్మ, పోతురాజు వార్ల విగ్రహాలు ప్రఖ్యాత శిల్పితో రూపొందించారు. ఆ విగ్రహాలు బుధవారం గ్రామానికి రాగా గ్రామ పొలిమేరల నుంచి గ్రామస్థులు మేళతాళాలతో ఎదురేగి స్వాగతం పలికారు. అమ్మవారి విగ్రహాలకు పూజలు నిర్వహించి గ్రామం లోకి గ్రామోత్సవంగా తీసుకు వచ్చారు. గ్రామంలోని పలు వీధుల్లో ఊరేగింపు ముగించి అమ్మవారి, పోతురాజు విగ్రహాలను శివాలయంలో దాన్యాధివాసంలో ఉంచి బద్రపరిచారు.

లెక్కలేనంత లిక్కర్

(7వ పేజీ తరువాయి)

తెలంగాణాలో తక్కువ ధరకు మద్యం సరుకును తీసుకుని దాన్ని ఫినాయిల్ ముసుగులో ఆర్టీసీ ద్వారా ఇక్కడికి తీసుకొచ్చాడు. ఇంతకు ముందు ఏఎన్ఆర్ బార్ ఏర్పాటుచేసిన స్థలంలో బాటిలింగ్ చేయించాడు. ప్రభుత్వం నిర్ణయించిన ధరకు లాభం వేసుకుని అమ్ముకున్నాడు. తెలంగాణ, ఏపీలో మద్యం ధరల్లో వ్యత్యాసం ఎక్కువగా ఉండటంతో అప్పట్లో తెలంగాణ నుంచి మద్యం ఎక్కువగా ఇక్కడికి వచ్చేది. వైసీపీ ప్రభుత్వం ఎక్సైజ్ శాఖను ముక్కలు చేసి ఎస్ఈబీని ఏర్పాటు చేశాక అక్రమార్కులపై నిఘా లేకుండాపోయింది. దీన్నే జనార్దనరావు క్యాష్ చేసుకున్నాడు.

ఆదాయ మార్గంగా..

నకిలీ మద్యం తయారీ తక్కువ ఖర్చుతో జరుగుతుండటంతో జనార్దనరావు దాన్నే ప్రధాన ఆదాయ మార్గంగా మార్చుకున్నాడు. ఒక సీసా నకిలీ మద్యం తయారీకి రూ.20 ఖర్చవుతుంది. దాన్ని రూ.99కు విక్రయించాడు. ఒక సీసాపై రూ.79 ఆదాయాన్ని రుచి మరిగాడు. ఐదేళ్లపాటు ఇలా చేయడంతో డబ్బు దండిగానే సంపాదించాడు. రాజకీయ నేతలకు ఇవ్వాల్సిన వాటాలను పార్టీలకతీతంగా పంపిణీ చేశాడు. వైసీపీ హయాంలో రూ.150గా ఉన్న చీప్ లిక్కర్‌ను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.99కు తగ్గించింది. దీన్ని కూడా జనార్దనరావు అవకాశంగా మార్చుకున్నాడు. కాగా, కొద్దినెలల నుంచి కూటమి ప్రభుత్వం చీప్ లిక్కర్ సరఫరాను తగ్గించింది. ఇది జనార్దనరావుకు మంచి ఆదాయమార్గంగా మారింది. ఇబ్రహీంపట్నంలో తయారుచేసిన నకిలీ మద్యాన్ని మొత్తం బెల్టు షాపులకు సరఫరా చేస్తున్నట్టు తెలుస్తోంది. ఇదే విషయాన్ని ఎక్సైజ్ శాఖ అధికారులు చెబుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పలుచోట్ల చాటుమాటుగా బెల్టుషాపులు నడుస్తున్నాయి. వాటికి రెండు మూడు కేసుల చొప్పున నకిలీ మద్యాన్ని పంపిణీ చేసినట్టు అనుమానిస్తున్నారు.

ఆ ఇద్దరి సహకారంతోనే బార్

బార్ల కేటాయింపునకు సంబంధించి ఎక్సైజ్ శాఖ సెప్టెంబరులో నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆ మొదటి నోటిఫికేషన్‌లో గీత కులాల కేటగిరీలో బార్‌ను దక్కించుకోవాలని జనార్దన్ చూశాడు. మాజీమంత్రి జోగి రమేశ్‌కు చెందిన బంధువును తెర ముందు ఉంచి దరఖాస్తు చేశాడు. ఈ ప్రయత్నం ఫలించకపోవడంతో ఈనెలలో విడుదల చేసిన రెండో నోటిఫికేషన్‌లో బార్ దక్కించుకున్నాడు. ఏఎన్ఆర్ బార్‌ను జనార్దనరావు జనావాసాల మధ్య ఏర్పాటు చేశాడు. దీనిపై స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేశారు. జోగి రమేశ్‌తో పాటు టీడీపీకి చెందిన ఒక నాయకుడు స్థానికులను బెదిరించి మరీ బార్‌ను అక్కడ పెట్టించినట్టు విమర్శలు ఉన్నాయి. ఈ బార్‌ను అక్కడి నుంచి తొలగించి మరోచోట ఏర్పాటు చేయించాలని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్‌కు లేఖ రాశారు.

నాట్య ప్రదర్శనకు ఆహ్వానం

కూచిపూడి : గురువారం కర్నూలులో జరిగే బహిరంగ సభలో పాల్గొనేందుకు ప్రధాని మోదీ విచ్చేస్తున్న సందర్భంగా ఆ సభలో నాట్య ప్రదర్శన ఇచ్చేందుకు కూచిపూడి కళాకారులకు ఆ హ్వానం లభించింది. ఏపీ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ , సృజనాత్మక సంస్కృతి సమితిల పర్యవేక్షణలో జీఎస్టీ అంశానికి సంబంధించి కూచిపూడి కళాకారులు నాట్య ప్రదర్శన ఇవ్వనున్నారు. కూచిపూడి సిద్దేంద్ర కళాపీఠం వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చింతా రవిబాలకృష్ణ నృత్య దర్శకత్వంలో కూచిపూడి కళాపీఠం విద్యార్థుల నృత్య ప్రదర్శన ఏర్పాటు చేశారు.

స్వచ్ఛ విజయవాడ స్వచ్ఛ సంకల్పం

ముందు



తర్వాత



స్వచ్ఛ విజయవాడలో భాగంగా గోడలపై వివిధ చిత్రాలతో విద్యార్థులకు అవగాహన

స్వచ్ఛ విజయవాడలో భాగంగా బుధవారం జమ్మి చెట్టు, మొగల్రాజపురంలో ఉన్న వీఎంసీ ప్రత్యేక మోడల్ ప్రాథమిక పాఠశాల గోడలపై 'మొక్కలు నాటడం, రెడ్యూస్ రీయూస్, రీసైకిల్, నీటిని, విద్యుత్‌ను వృథా చేయకూడదు..' అని విద్యార్థులకు అవగాహన కల్పించే చిత్రాలను సుందరంగా తీర్చిదిద్దారు. పాఠశాల బయట ఉన్న ప్రదేశంలో మొక్కలను నాటి ఆరోగ్యకరమైన వాతావరణాన్ని రూపొందించారు. ప్రతి పాఠశాలలో ఈ విధంగా విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ గోడలతోపాటు పరిసరాలలో మొక్కలు నాటడం వలన 'స్వచ్ఛ ఆంధ్ర'పై అవగాహన కలుగుతుందన్నారు.

\- కార్పొరేషన్

ముందు



తర్వాత





మెగా బెజవాడ

(7వ పేజీ తరువాయి)

చిన్న అవుటపల్లి, అల్లాపురం, నున్న, పాతపాడు, పిర్యాది నైనవరం, అంబాపురం, జక్కంపూడి, గొల్లపూడి, విద్యాధరపురం, తుమ్మలపాలెం, గుంటుపల్లి, రాయనపాడు, మల్కాపురం, గూడూరుపాడు, కొండపల్లి, ఇబ్రహీంపట్నం ఉన్నాయి. తాజాగా వీటితో పాటు మైలవరం, గన్నవరం, పెనమలూరు మండలాల పరిధిలోని అన్ని గ్రామాలను గ్రేటర్ విలీన ప్రతిపాదిత జాబితాలోకి తీసుకొచ్చారు. దీంతో పంచాయతీల సంఖ్య 75కు చేరింది.

● కొండపల్లి, తాడిగడప మున్సిపాలిటీలు రద్దయ్యే అవకాశం

గ్రేటర్ విజయవాడ సరికొత్త ప్రతిపాదనల్లో కొండపల్లి, తాడిగడప మున్సిపాలిటీలు ఉన్నాయి. పెనమలూరు, ఇబ్రహీంపట్నం మండలాలు పూర్తిస్థాయిలో ప్రతిపాదిస్తున్నందున ఈ రెండు మున్సిపాలిటీలు రద్దేయ్యే అవకాశం ఉంది.

మెట్రో భూ సేకరణకు అడుగులు

(7వ పేజీ తరువాయి)

భూ సేకరణ నోటిఫికేషన్‌ను వెలువరించేందుకు యంత్రాంగాలు సిద్ధమవుతున్నాయి.

భూ సేకరణ ఇలా..

ఎన్టీఆర్ జిల్లాలో 9 ఎకరాలే అవసరమవుతాయి. గూడవల్లి నుంచి ఎన్‌హెచ్-16పై నిడమానూరు, ఎనికేపాడు, ప్రసాదంపాడు, రామవరప్పాడు దగ్గర, ఏలూరు రోడ్డుపై రైల్వేస్టేషన్ వరకు మెట్రోస్టేషన్ల నిర్మాణానికి భూములు గుర్తించారు. కృష్ణాజిల్లాలో మెట్రో స్టేషన్ల నిర్మాణానికి పెనమలూరు సెంటర్ నుంచి కానూరు వరకు, గన్నవరం నుంచి నిడమానూరు జంక్షన్ వరకు 5 ఎకరాలు, ప్రధానమైన కోచ్ డిపోకు 56 ఎకరాలు గుర్తించారు. కోచ్ డిపో కోసం కేసరపల్లి దగ్గర ప్రభుత్వ భూములను చూశారు. కాగా, ఈ నెల 24 నాటికి ఏపీఎంఆర్‌సీ అధికారులు కూడా మెట్రో టెండర్లను ఓపెన్ చేసి ఖరారు చేయనున్నారు. కాంట్రాక్టు సంస్థలు ఖరారుచేసి పనులు చేపట్టే సమాయానికల్లా భూములు కూడా అందుబాటులో ఉండాలి కాబట్టి.. ఈ నెలాఖరులోపే భూ సేకరణ నోటిఫికేషన్ జారీచేసి రెండు నెలల్లో అప్పగించేందుకు చకచకా పావులు కదులుతున్నాయి. ఈలోపు టెండర్లు ఖరారు చేసినప్పటికీ కాంట్రాక్టు సంస్థ మరో మూడు నెలల పాటు కొన్ని కీలక సర్వేలు నిర్వహించాకే పనులు చేపట్టాల్సి ఉంటుంది.

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	130,139, 150
చికెన్ విత్ స్కిన్	248
చికెన్ స్కిన్‌లెస్	258



నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 550

దుర్గగుడిలో నిత్యాన్నదాన పథకానికి విరాళం



ఇంద్రకీలాద్రి, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): దుర్గామల్లేశ్వర దేవస్థానంలో నిత్యాన్నదాన పథకానికి పటమటకు చెందిన జి.మంగపతి దంపతులు బుధవారం రూ.1,01,116లు విరాళంగా దేవస్థానం అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ఉద్యోగులు వారిని అమ్మవారి సన్నిధికి తోడ్కొని వెళ్లి దర్శనం కల్పించారు. వేద పండితులు వారికి వేద ఆశీర్వచనం అందజేశారు. అనంతరం వారికి అధికారులు దాత కుటుంబానికి అమ్మవారి చిత్రపటం, విరాళం రశీదు, లడ్డూప్రసాదం, శేషవస్త్రం అందజేశారు.

బాణసంచా స్వాధీనం

పెనమలూరు, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : తాడిగడప డొంకరోడ్డులోని ఒక గోడౌన్‌లో అక్రమంగా నిల్వ ఉంచిన బాణసంచాను పెనమలూరు పోలీసులు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. బాణసంచా విలువ సుమారు రూ. లక్ష ఉంటుందని పోలీసులు తెలిపారు. సరైన అనుమతులు లేకుండా అక్రమంగా బాణసంచాను నిల్వ ఉంచేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ వెంకటరమణ హెచ్చరించారు.

గ్రేట్ అమరావతి

షాపింగ్ ఫెస్టివల్‌లో రోజూ లక్కీడ్రా

జాయింట్ కలెక్టర్ ఇలక్కియా

కలెక్టరేట్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : నగరంలోని పున్నమిఘాట్‌లో ఈనెల 13న ప్రారంభమైన గ్రేట్ అమరావతి షాపింగ్ ఫెస్టివల్‌లో ప్రతిరోజూ లక్కీ డ్రా నిర్వహిస్తున్నామని, కొనుగోలుదారులు ఆకర్షణీయమైన బహుమతులు సొంతం చేసుకుంటున్నారని జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియా తెలిపారు. సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ అవగాహనా కార్యక్రమాల్లో భాగంగా షాపింగ్ ఫెస్టివల్‌లో ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఆటోమొబైల్, స్థానిక హస్తకళాకారుల ఉత్పత్తుల స్టాళ్లు ఉన్నాయని,



బహుమతులు అందిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ, జేసీ ఇలక్కియా

ప్రజలు ఈ ఫెస్ట్‌ను సందర్శించి వినోదంతో పాటు ప్రత్యేక ఆఫర్లు, జీఎస్టీ సేవింగ్స్‌తో షాపింగ్ చేసుకోవచ్చని పేర్కొన్నారు. ప్రతి కొనుగోలుపై కూపన్లు అందించి ప్రతిరోజు లక్కీ డ్రా తీసి విజేతలను ఎంపిక చేసి ఆకర్షణీయ బహుమతులు అందచేస్తున్నట్లు తెలిపారు. ఫెస్టివల్ చివరిరోజు బంపర్ డ్రా నిర్వహించి విజేతకు స్కూటీ బహుకరించనున్నట్లు వెల్లడించారు. ఫెస్ట్‌ను విజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్న స్టాళ్ల యజమానులకు, సందర్శకులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు జేసీ ఇలక్కియా పేర్కొన్నారు.

గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు ఘనత లోకేశ్‌దే

ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

భారతీనగర్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): గూగుల్ డేటా సెంటర్‌ను విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన ఘనత ఐటీ శాఖా మంత్రి లోకేశ్‌దేనని తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ తెలిపారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేయాలనుకునే ప్రతి ఒక్క యువకుడి కలను లోకేశ్ సాకారం చేసేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. బుధవారం తూర్పు పరిధిలోని పార్టీ కార్యాలయంలో ఇస్త్రీ పెట్టెలను పంపిణీ చేసే కార్యక్రమం జరిగింది. లక్షా నాలుగువేల రూపాయల విలువ చేసే ఇస్త్రీ పెట్టెలను ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ తన సొంత నిధులతో కొనుగోలు చేసి నియోజకవర్గంలోని 13మందికి అందజేశారు. ఈ సందర్భంగా



మహిళకు ఇస్త్రీ పెట్టె అందజేస్తున్న ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

ఆయన మాట్లాడుతూ లక్షా ముప్పై వేల కోట్ల రూపాయల పెట్టుబడితో గూగుల్ సెంటర్‌ను ఏర్పాటు చేయిస్తున్న ఘనత మంత్రి లోకేశ్‌కే దక్కుతుందన్నారు. ఇంత పెద్ద సెంటర్ రాష్ట్రంలో ఏర్పాటవుతున్న విషయంపై కూడా వైసీపీ నాయకులు విమర్శలు చేయడం సరికాదని తెలిపారు. కార్పొరేటర్లు ముమ్మనేని ప్రసాద్, పొట్లూరి సాయిబాబు, చెన్నుపాటి ఉషారాణి, నాయకులు ఎస్‌కె.కరీం, దాసరి గాబ్రియేల్, నూతి శ్రీను, పాల్గొన్నారు.

స్వర్గపురిలో స్నానగదులు, మరుగుదొడ్లకు మరమ్మతులు చేయించండి

నగర కమిషనర్ ధ్యానచంద్ర

కృష్ణలంక, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): స్వర్గపురిలో స్నానగదులు, మరుగుదొడ్లు మరమ్మతులు చేయాలని నగర కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం ఆయన కృష్ణలంక ప్రాంతంలోని మలేరియా ఆఫీసు రోడ్డు, మసీదు రోడ్డు, గంగానమ్మ గుడి, హైస్కూల్ రోడ్డు, పటమట ప్రాంతాలన్నీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వర్గపురిలో మొక్కలు పెట్టి హరితాన్ని పెంచాలని, స్వర్గపురికి వచ్చే వారికి కనీస అవసరాలు తీర్చేటట్లు మరమ్మతులు చేయించాలని అధికారులను ఆదేశించారు. నగర పరిధిలోని అన్ని స్వర్గపురిలను అధికారులు పరిశీలించి ఎప్పటికప్పుడు వాటిలోని



స్వర్గపురి శ్మశానవాటికలో సిబ్బందితో మాట్లాడుతున్న కమిషనర్ ధ్యానచంద్ర

సమస్యలను పరిష్కరించాలని కమిషనర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ కే షమ్మీ, ఎస్టేట్ ఆఫీసర్ ఏ శ్రీధర్, ఈఈ జి సామ్రాజ్యం, ఏఎంహెచ్‌వో డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, ఏసీపీ మోహన్ బాబు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు కరెంట్ ఉండని ప్రాంతాలు

లబ్బీపేట,అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): విద్యుత్‌లైన్ల మరమతులు, మెయింటెనెన్స్ నిమిత్తం గురువారం ఉదయం 8 నుంచి 11 గంటల వరకు న్యూ బ్రిడ్జి సెక్షన్, న్యూ బ్రిడ్జి విద్యుత్ ఉపకేంద్రం, 11కేవీ ఎస్‌వీఎస్ ఫీడర్ పరిధి లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఏపీసీపీడీసీఎల్ కార్యనిర్వాహక ఇంజనీర్ పి. రవీంద్రబాబు తెలిపారు. కుర్ర సూర్య నారాయణ స్ట్రీట్, నారా చంద్రబాబునాయుడు కాలనీ, ఖన్నానగర్, మోడ్రన్ హెచ్‌టీ సర్వీస్, ఎస్‌బీఐకాంప్లెక్స్ రాఘవనగర్, సీతారామనగర్, చెన్నుపాటి రామకోటయ్య స్ట్రీట్, ఎయిర్‌టెల్ హెచ్‌టీ సర్వీస్ తదితర ప్రాంతాల్లో సరఫరా ఉండదని తెలిపారు. **పటమటలో** : వీఎం రంగా పార్క్ ఏరియా, ఆశ్రమం రోడ్, కోగంటి వారి వీధి, ట్రెండ్ సెట్ అపార్ట్‌మెంట్స్ రోడ్, సేవనికేతన్ రోడ్, పరుచూరి వారివీధి, మసీదు రోడ్డు, జాస్తివారి వీధి, సర్వీస్ రోడ్డు, నేతాజీ రోడ్, సీతారామ్ నగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు.

18 నుంచి బాక్స్ టెన్నిస్‌బాల్ టోర్నమెంట్

విజయవాడ స్పోర్ట్స్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): ఎల్ఆర్ కన్వెన్షన్ అండ్ రిసార్ట్స్ ఆధ్వర్యంలో ఈనెల 18నుంచి 22వరకు బాక్స్ టెన్నిస్‌బాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు ఎల్ఆర్ కన్వెన్షన్ చైర్మన్ దొంతిరెడ్డి లక్ష్మణరెడ్డి తెలిపారు. నున్నలోని కన్వెన్షన్‌లో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తి గల జట్లు పాల్గొనవచ్చని, పాల్గొనదలచిన వారు ఈనెల 17లోగా వారి వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. టోర్నమెంట్‌లో గెలిచిన జట్టుకు, మ్యాన్‌ఆఫ్ ది మ్యాచ్, మ్యాన్ ఆఫ్ ది సీరిస్ బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. విన్నర్, రన్నర్ జట్ల క్రీడాకారులకు ఫైపుల్ రోడ్డులోని స్కై క్రికెట్ అకాడమీలో ఉచిత శిక్షణ అందజేయనున్నట్లు తెలిపారు. ఎంట్రీ ఫీజు లేదని, వివరాలకు 8008007080, 8074353466లో సంప్రదించాలని తెలిపారు. ఆర్గనైజర్స్ మహేష్ బాబు, కోచ్ శ్రీనివాస్, వెంకటేశ్వర్లులు పాల్గొన్నారు.

నలందాలో ఎన్‌సీసీ క్యాడెట్ల సెలక్షన్స్

లబ్బీపేట, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): యువతలో నాయకత్వ లక్షణాలు, ఐక్యత, దేశభక్తి పెంపొందించడంలో ఎన్‌సీసీ ముఖ్యపాత్ర వహిస్తుందని అడ్మిన్ ఆఫీసర్ కల్నల్ అజిత్‌సింగ్ థామస్ పేర్కొన్నారు. నలంద డిగ్రీ కళాశాలలో బుధవారం ఎన్‌సీసీ యూనిట్ ఆధ్వర్యంలో ఎన్‌రోల్‌మెంట్ ఆఫ్ ఎన్‌సీసీ క్యాడెట్ల సెలక్షన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన క్యాడెట్లకు రిపబ్లిక్, థాల్ సైనిక్ క్యాంప్‌లను వివరించారు, అనంతరం జరిగిన సెలక్షన్స్ లో 129మంది విద్యార్థులు పాల్గొనగా 45మందిని ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం.అనురాధ, ఎన్‌సీసీ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ బలెందర్ సింగ్, ఏఎన్‌వో లెఫ్టినెంట్ కె.సుధాకర్, సుబేదార్ భూపాల్‌రెడ్డి, స్వాప్నిల్ సావంత్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లోని సృజనాత్మకతకు కైరోస్ 2కే25

డైరెక్టర్ డాక్టర్ బి.జోజిరెడ్డి



భారతీనగర్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయడానికి కైరోస్ 2కే25 కార్యక్రమం దోహదపడుతుందని లయోలా కళాశాల సెక్రటరీ, డైరెక్టర్ డాక్టర్ బి.జోజిరెడ్డి తెలిపారు. ఆంధ్రా లయోలా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో ఎంబీఏ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో జాతీయస్థాయి మేనేజ్‌మెంట్ మీట్ కోసం కైరోస్ 2కే25 కార్యక్రమ అధికారిక బ్రోచర్ని కళాశాల డైరెక్టర్ డాక్టర్ బి.జోజిరెడ్డి బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కైరోస్ 2కే25 కార్యక్రమంలో బిజ్‌బ్యాటిల్, క్యాష్ స్ప్లాష్ మూమెంటమ్ మేకర్స్ నిర్వహణ పద్ధతులపై పలు రకాల పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. విజేతలకు బహుమతులను అందజేస్తామని తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఒ.మహేష్, డైరెక్టర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ ఎస్.ఇమ్మానుయేల్, మీట్ కన్వీనర్ డాక్టర్ ఎం.విజయకుమార్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల చెంతకు బాలిక



రైల్వేస్టేషన్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): విజయవాడ రైల్వేస్టేషన్‌లో తప్పిపోయిన గాజువాకకు చెందిన దాసరి రష్మితను రైల్వే పోలీసులు ఆమె తల్లిదండ్రులకు అప్పగించిన సంఘటన బుధవారం జరిగింది. విశాఖ జిల్లా గాజువాకకు చెందిన దాసరి సత్యనారాయణ కుటుంబ సభ్యులతో కలిసి దుర్గమ్మను దర్శించుకోవటానికి బుధవారం రైలులో విజయవాడ స్టేషన్‌కు వచ్చారు. ఆయన తన లగేజీని ఒకటో ప్లాట్‌ఫారంలోని క్లోక్ రూమ్‌లో భద్రపరిచేందుకు కుటుంబ సభ్యులతో వెళుతుండగా అతని కుమార్తె రష్మిత తప్పిపోయింది. వారు అక్కడ వెతికినప్పటికీ కుమార్తె కనిపించకపోవటంతో జీఆర్‌పీ పోలీసులకు సమాచారం తెలియపరిచారు. పోలీసులు వెంటనే స్పందించి గంట వ్యవధిలోనే వెతికి పట్టుకుని పాప తల్లిదండ్రులకు అప్పగించారు.

సెంట్రల్ డివైడర్లో వెలగని లైట్లు

రోడ్డంతా చీకటిమయం



భారతీనగర్, ఆంధ్రజ్యోతి: ఏపీఐఐసీ కాలనీలోని మెయిన్‌రోడ్డులోని సెంట్రల్ డివైడర్‌లో లైట్లు సరిగా వెలగకపోవడంతో రోడ్డంతా చీకటిగా మారింది. ఈ రోడ్డులోని రైతుబజార్ సెంటర్ వద్ద సెంట్రల్ డివైడర్‌లో ఏర్పాటు చేసిన మూడు లైట్లలో రెండు వెలగడం లేదు. వరుస స్తంభాలకు ఉన్న పలు లైట్లు సరిగా వెలగడం లేదు. దీంతో రాత్రి సమయంలో ఈ రోడ్డు చీకటిగా మారుతుంది. ఆ సమయంలో రాకపోకలు సాగించాలంటే ఇబ్బందులు పడాల్సి వస్తుందని వాహనదారులు అంటున్నారు. అధికారులు తక్షణం చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



మాట్లాడుతున్న వీఎంసీ ప్రాజెక్టు ఆఫీసర్ పిడుగు వెంకట నారాయణ

నాణ్యత ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరిగా ఉండాలి

వీధి వ్యాపారులకు వీఎంసీ పీవో వెంకట నారాయణ సూచన

వన్‌టౌన్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): నగరంలో వీధి వ్యాపారులు అందరూ తప్పనిసరిగా ఆహార భద్రత, నాణ్యత ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండి వ్యాపారాలు కొనసాగించాలని, వ్యాపార ప్రాంతం, ప్రదేశం పరిశుభ్రతగా ఉంచాలని నగరపాలక సంస్థ ప్రాజెక్టు ఆఫీసర్ పిడుగు వెంకట నారాయణ సూచించారు. బుధవారం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని ఆహార పదార్థాల అమ్మకం వీధి వ్యాపారులకు ఆహార భద్రత, నాణ్యత అథారిటీ ఆఫ్ ఇండియా రీజనల్ కార్యాలయం ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వెంకట నారాయణ మాట్లాడుతూ వ్యాపారులకు కావాల్సిన ఆర్థిక సహాయం కొరకు పీఎం స్వనిధి 2.0 ద్వారా బ్యాంకు రుణాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ వ్యాపార ప్రాంతాలు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, కార్పొరేషన్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఆయన తెలిపారు. అనంతరం హాజరైన వారికి అప్రాన్, మాస్క్, టోపీలతో కూడిన కిట్‌లను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ సేఫ్టీ ట్రైనర్ డాక్టర్ చాగంటి అంజనేయులు, ఆహార భద్రత, నాణ్యత అథారిటీ టెక్నికల్ ఆఫీసర్ కె.సాయిశివ, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ఎన్.రమేష్ బాబు, ఎస్‌బీఐ డిప్యూటీ మేనేజర్ జి.ఎన్.లక్ష్మణరావు, ఎస్‌బీఐ వీఎంసీ బ్రాంచ్ మేనేజర్ ఎస్.శివరాం, టౌన్ వెండింగ్ కమిటీ సభ్యులు, మెప్మా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



చేతుల శుభ్రత ప్లకార్డులను ప్రదర్శిస్తున్న ప్రభుత్వాసుపత్రి వైద్యులు, వైద్య కళాశాల అధ్యాపకులు

చేతుల శుభ్రతతో రోగనిరోధక శక్తి పెంపు

ప్రభుత్వాసుపత్రి, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి):చేతులను పరిశుభ్రంగా ఉంచుకుంటే రోగ నిరోధక శక్తి పెరుగుతుందని ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎ.వెంకటేశ్వరరావు సూచించారు. గ్లోబల్ హ్యాండ్ హైజీన్ డే సందర్భంగా ఆసుపత్రిలో చేతుల పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ మాట్లాడుతూ చేతుల ద్వారా కొన్ని వ్యాధులు సంక్రమిస్తాయని, చేతులను నిత్యం శుభ్రంగా ఉంచుకుంటే చాలా వరకు రోగాలు దరిచేరవన్నారు. ప్రతి ఒక్కరూ చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో భాగంగా మైక్రో బయాలజీ విభాగం అధ్యాపకులు చేతులు శుభ్రం చేసుకునే సరైన పద్ధతులను ప్రదర్శించారు ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ జి.వి.వి.ఎస్.సత్యనారాయణ, ఏడీ జయలక్ష్మి, అధ్యాపకులు డాక్టర్ ప్రశాంతి, డాక్టర్ అంకిత, నర్సింగ్ సూపరింటెండెంట్ విజయలక్ష్మి, నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రముఖ చిత్రకారుడు సన్నాల సత్యనారాయణ కన్నుమూత



విజయవాడ కల్చరల్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): నగరానికి చెందిన ప్రముఖ చిత్రకారుడు, ఆంధ్ర అకాడమీ ఆఫ్ ఆర్ట్స్ ఉపాధ్యక్షుడు సన్నాల సత్యనారాయణ వరప్రసాద్ మంగళవారం రాత్రి హైదరాబాద్‌లో గుండెపోటుతో కన్నుమూశారు. ఆయన పార్థివదేహాన్ని విజయవాడకు తీసుకువచ్చి బుధవారం అంత్యక్రియలు నిర్వహించారు. 1972 నుంచి చిత్ర కళాభివృద్ధి కోసం నిరంతర కృషి చేసిన వరప్రసాద్ ఆంధ్ర అకాడమీ ఆఫ్ ఆర్ట్స్ ద్వారా 53 సంవత్సరాలుగా కళారంగానికి సేవలందించారు. ప్రముఖ పోట్రెయిట్ చిత్రకారుడిగా ఆయన గీసిన చిత్రాలు అనేక ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలను అలంకరిస్తున్నాయి. ఆయన సినీ బ్యానర్ ఆర్టిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పనిచేశారు. కొప్పాడ వేణుగోపాల్ వద్ద చిత్రకళలో శిక్షణ పొందిన వరప్రసాద్, ఎం.ఎస్ మూర్తితో కలిసి ఆంధ్ర అకాడమీ ఆఫ్ ఆర్ట్స్ అభివృద్ధికి విశేష కృషి చేశారు. ఆయన మరణం చిత్రకళా రంగానికి తీరని లోటని ఆంధ్ర అకాడమీ కార్యదర్శి ఎంవీ సాయిబాబు, ఫోరం ఫర్ ఆర్టిస్ట్ అధ్యక్షుడు సునీల్‌కుమార్, ఇతర కళాసంస్థలు నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

బస్‌స్టేషన్‌కు మరిన్ని అవార్డులు రావాలి

ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు

బస్‌స్టేషన్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న స్వీపింగ్, టాయిలెట్స్ సిబ్బంది కృషి వలన బస్‌స్టేషన్‌కు రాష్ట్ర స్థాయిలో స్వచ్ఛ సేవా అవార్డు దక్కిందని ఏపీఎస్ ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు తెలిపారు. విజయవాడ పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్‌కు రాష్ట్రస్థాయిలో స్వచ్ఛ సేవా అవార్డు వచ్చిన సందర్భంగా బుధవారం ఆర్టీసీ హౌస్‌లో ఎండీ ముఖ్యమంత్రి చంద్రబాబు అందజేసిన స్వచ్ఛ అవార్డును సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్‌కు మరిన్ని అవార్డులు రావాలని ఆకాంక్షించారు. అనంతరం సిబ్బందికి ఎండీ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (అడ్మిన్) రవివర్మ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆపరేషన్) అప్పలరాజు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఇంజనీరింగ్) చెంగల్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (జోన్-2) విజయరత్నం, జిల్లా ప్రాంతీయ రవాణా అధికారి ఎం.యేసుదానం, పీఎస్‌బీఎస్ డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ సూర్య పవన్ కుమార్, అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ బి.శ్యామ్‌ప్రసాద్, ఆర్టీసీ కార్మిక సంఘాల నాయకులు, పాల్గొన్నారు.



సిబ్బందితో ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు, ఇతర అధికారులు

యువకుడి నుంచి స్టెరాయిడ్ ఇంజక్షన్లు స్వాధీనం

విజయవాడ, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : పెనమలూరు మండలం యనమలకుదురు గ్రామానికి చెందిన షేక్ రసూల్ నుంచి పటమట పోలీసులు స్టెరాయిడ్ ఇంజక్షన్లు స్వాధీనం చేసుకున్నారు.రసూల్ ఫైనాన్స్ కంపెనీలో కలెక్షన్ ఏజెంట్‌గా పనిచేస్తున్నాడు. బాడీ బిల్డింగ్ పోటీల్లో పాల్గొనడానికి అతడు గురునానక్ కాలనీలో ఉన్న ఓ జిమ్‌లో వ్యాయామానికి వెళ్తున్నాడు. వ్యాయామం చేయడానికి ముందు స్టెరాయిడ్స్ తీసుకుంటున్నాడు. సంచిలో స్టెరాయిడ్స్ తీసుకుని జిమ్‌కు వచ్చాడు. సమాచారం మేరకు పోలీసులు తనిఖీ చేసి సంచిలో ఉన్న టెస్టిఈ, టెస్టిపీ ఇంజక్షన్లను స్వాధీనం చేసుకున్నారు. దీనిపై న్యాయసలహా తీసుకుని కేసు నమోదు చేసే యోచనలో పోలీసులు ఉన్నారు.

18 నుంచి చెకుముకి సైన్స్ సంబరాలు

గన్నవరం, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీసేందుకు చెకుముకి సైన్స్ సంబరాలు దోహదంచేస్తాయని జనవిజ్ఞాన వేదిక జిల్లా సభ్యులు, చెకు ముకి జిల్లా కన్వీనర్ షేక్ ఇమాం తెలిపారు. బుధవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఈ నెల 18వ తేదీ నుంచి చెకుముకి సైన్స్ సంబరాలు పాఠశాల స్థాయిలో ప్రారంభమవుతాయన్నారు. నవంబరు 1న మండలస్థాయి, 23న జిల్లాస్థాయి, డిసెంబరు 12, 13, 14న రాష్ట్రస్థాయి సైన్స్ సంబరాలు జరుగుతాయని తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ

స్వచ్ఛమైన గాలికోసం కృషిచేద్దాం

- 18న క్లీన్ ఎయిర్ థీమ్‌తో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర
- పర్యావరణహిత దీపావళిని జరుపుకొందాం: కలెక్టర్

కలెక్టరేట్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): ఈనెల 18న స్వచ్ఛమైన గాలి (క్లీన్ ఎయిర్) ఇతివృత్తంతో నిర్వహించనున్న స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర విజయవంతానికి కృషిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన జిల్లా, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతినెల మూడో శనివారం ఒక ప్రత్యేక థీమ్‌తో స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర నిర్వహిస్తున్నామయని, ఈనెల మూడో శనివారం క్లీన్ ఎయిర్ థీమ్‌తో నిర్వహించనున్నట్లు తెలిపారు. నిత్య జీవిత ప్రయాణాన్ని పర్యావరణహిత మార్గంలో సాగించేలా అవగాహన కల్పించాలని, హానికర టపాసులు కాకుండా దీపాల కాంతులతో పర్యావరణహిత దీపావళిని జరుపుకుందామని అధికారులు, సిబ్బంది ఇదే బాటలో నడిచి భావితరాలకు స్వచ్ఛమైన గాలి రూపంలో వెలకట్టలేని సంపదను బహుమతిగా అందించడంలో భాగస్వాములవుదామని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. డీపీవో పీ లావణ్యకుమారి పాల్గొన్నారు.



మహిళా పారిశ్రామికవేత్తల సెంట్రల్ జోన్ నూతన కార్యవర్గ ప్రతినిధులు

రాష్ట్ర మహిళా పారిశ్రామికవేత్తల
నూతన కార్యవర్గం ఎన్నిక

విజయవాడ సిటీ, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ మహిళా పారిశ్రామికవేత్తల విభాగం సెంట్రల్ జోన్ చైర్ పర్సన్‌గా డాక్టర్ మమత రాయపాటి, వైస్ చైర్ పర్సన్‌గా స్రవంతి కంచర్ల, బీ జయశ్రీ బాధ్యతలు తీసుకున్నట్టు ఏపీ చాంబర్స్ అధ్యక్షుడు పొట్లూరి భాస్కరరావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వీరితో కమిటీ సభ్యులుగా పెద్ది అనూష, ప్రియాంక, అమృత, రాణి, రూప, సునీత, వెంకట విజయదుర్గ, యామినిచంద్ర, శ్రావణి, డాక్టర్ శరణ్య ఎంపికైనట్టు వివరించారు. వీరు రెండేళ్ల పాటు పదవిలో కొనసాగుతారని, మహిళల్లో వ్యాపార నైపుణ్యాలను పెంచేందుకు ఫ్యాబ్రిక్ పెయింటింగ్, కుట్టుపని, పర్సనల్ బ్రాండింగ్, పర్సనల్ ఫైనాన్స్ తదితర ఎక్స్‌పోలను నిర్వహించాలని ఈ కార్యవర్గం యోచిస్తుందని వెల్లడించారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీపీడీసీఎస్ సీఎండీ పుల్లారెడ్డి

విద్యుత్ కనెక్షన్లు తక్షణమే మంజూరు చేయండి

- ఏపీసీపీడీసీఎస్ సీఎండీ పీ పుల్లారెడ్డి

మాచవరం, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): రైతులకు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను దరఖాస్తు చేసుకున్న వెంటనే మంజూరు చేయాలని జిల్లా విద్యుత్ శాఖ అధికారులను ఏపీసీపీడీసీఎస్ సీఎండీ పీ పుల్లారెడ్డి ఆదేశించారు. విద్యుత్ శాఖ కార్యాలయంలో జిల్లా విద్యుత్ శాఖ అధికారులతో బుధవారం సీఎండీ సమావేశమయ్యారు. వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని, విద్యుత్ కనెక్షన్ల మంజూరులో అలసత్వం వద్దని, పీఎం సూర్యఘర్ పథకాన్ని విస్తృతం చేయాలని, రెవెన్యూ కలెక్షన్ల బకాయిలు లేకుండా చర్యలు తీసుకోవాలని, నూతన సబ్ స్టేషన్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. టెక్నికల్ డైరెక్టర్ మురళీకృష్ణ, ప్రాజెక్ట్ డైరెక్టర్ టీబీ మూర్తి, ఫైనాన్స్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఏషియన్ యూత్ గేమ్స్‌కు శ్రీకాంత్ నామినేట్



విజయవాడ స్పోర్ట్స్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 21 నుంచి 30 వరకు బహ్రెయిన్‌లో జరగనున్న 3వ ఏషియన్ యూత్ గేమ్స్‌లో ఆర్గనైజింగ్ కమిటీ టెక్నికల్ అఫీషియల్‌గా యలమంచలి శ్రీకాంత్ నామినేట్ అయ్యారు. రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీగా ఉన్న శ్రీకాంత్ యూత్ గేమ్స్‌లో టెక్నికల్ అఫీషియల్‌గా ఎంపికవ్వటంపై అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన నేషనల్ బీచ్ కబడ్డీ చాంపియన్‌షిప్ నిర్వహణలో ఆయన అందించిన సహకారం, ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌లో రాష్ట్ర జట్లు అద్భుతమైన ప్రతిభ చూపడంతో ఏకేఎఫ్ఐ యలమంచలి శ్రీకాంత్ పేరును రికమండ్ చేసింది. టెక్నికల్ అఫీషియల్‌గా ఎన్నికైన శ్రీకాంత్‌ను క్రీడాశాఖ మంత్రి ఎం రాంప్రసాద్ రెడ్డి, ఎంపీ కేశినేని శివనాథ్, శాప్ చైర్మన్ రవినాయుడు, ఏపీ కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్ కేవీ ప్రభావతి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్ అర్జునరావు అభినందనలు తెలిపారు.

లంచం కేసులో జీజీహెచ్ ఏడీకి జైలుశిక్ష

విజయవాడ లీగల్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రిలో అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడీ)గా పనిచేసిన టీ శంకరరావుకు 2013లో లంచం తీసుకున్న కేసులో తాజాగా జైలు శిక్ష పడింది. ఆసుపత్రిలో ఏసీ, కూలర్ రిపేర్‌కు సంబంధించి బిల్లులు ప్రాసెస్ చేయడానికి కే వెంకట నాగబాబు అనే మెకానిక్ నుంచి రూ.1,500 లంచంగా డిమాండ్ చేశాడు. ఏసీ మెకానిక్ నాగబాబు ఫిర్యాదు మేరకు డబ్బులు లంచం తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని అరెస్ట్ చేశారు. ఈ కేసులో దర్యాప్తు చేసి, విజయవాడ ఏసీబీ ప్రత్యేక కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. కేసు విచారించిన ఏసీబీ కోర్టు ఏడీ టీ శంకరరావుకు రెండేళ్ల జైలుశిక్షతో పాటు రూ.6 వేలు జరిమానా విధిస్తూ బుధవారం తీర్పునిచ్చింది.

ఎన్టీఆర్ వికాస క్యాంపస్ డ్రైవ్

కలెక్టరేట్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): ఎన్టీఆర్ వికాస ఆధ్వర్యంలో ఈనెల 17న శుక్రవారం కలెక్టరేట్‌లోని ఎన్టీఆర్ వికాస కార్యాలయంలో క్యాంపస్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్టు ఎన్టీఆర్ వికాస ప్రాజెక్ట్ డైరెక్టర్ కే లచ్చారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ డ్రైవ్‌లో హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ కంపెనీలో డెస్క్‌టాప్ సపోర్ట్ ఇంజినీర్, డేటా సెంటర్ ఆపరేటర్, సపోర్ట్ ఇంజినీర్, నెట్‌వర్క్ ఇంజినీర్ ఉద్యోగాలకు బీటెక్ (ఆల్ స్ట్రీమ్స్), ఎంసీఏ, బీసీఏ, బీఎస్సీ 2019 నుంచి 2025లో ఉత్తీర్ణులైనవారు అర్హులన్నారు. ఈ ఉద్యోగానికి ఎంపికైన వారికి ఏడాదికి రూ.2.2 లక్షల నుంచి 2.7 లక్షల వరకు జీతం ఉంటుందని, వివరాలకు 9154557779, 9154667779 నెంబర్లలో సంప్రదించాలన్నారు.



అమెరికాలో మసాచుసెట్స్ జనరల్ ఆసుపత్రిలో 20 ఏళ్ల యువకుడికి 1846 అక్టోబరు 16న మెడ వద్ద ఆపరేషన్ చేయాల్సి వచ్చింది. సాధారణంగా ఆపరేషన్ సమయంలో రోగి నొప్పిని భరించలేక ఆసుపత్రి దద్దరిల్లేలా అరుస్తాడు. కానీ ఆపరేషన్ నిర్వహించే డాక్టర్ ఆ రోగితో ఈథర్ వాసన పీల్చింపజేశాడు. దీంతో ఆపరేషన్ సమయంలో ఆ యువకుడు ఎలాంటి నొప్పి కలగకపోవడం ఆపరేషన్ సజావుగా సాగింది. అలా వైద్య రంగంలో అదో మైలురాయి. అప్పటి నుంచి వైద్యరంగం అనస్థీషియాలో మార్పులతో క్రమంగా సర్జరీలు సులభంగా చేసే స్థాయికి ఎదిగింది. అనస్థీషియా అంటే సెన్సేషన్ లేకుండా చేయడమని అర్థం. రోగులకు శస్త్రచికిత్స సమయంలో నొప్పి తెలియకుండా దీన్ని ఇస్తారు. ఒకప్పుడు సర్జరీలు తక్కువగా జరిగేవి. అప్పట్లో అనస్థీషియా అంటే చాలామంది ప్రజలు భయపడిపోయేవారు. ఇప్పటికీ గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో అనస్థీషియా అంటే భయపడే పరిస్థితి కొంత వరకు ఉంది. ఇలాంటి వారికి అవగాహన కల్పించేలా ఏటా అక్టోబరు 16న అనస్థీషియా దినోత్సవంగా జరుపుకుంటున్నారు. నేడు అనస్థీషియా దినోత్సవం సందర్భంగా 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం.

మత్తుతో మేలే..!

ఆంధ్రజ్యోతి - విజయవాడ

- వైద్యరంగంలో కీలకంగా అనస్థీషియా
- నేడు ప్రపంచ అనస్థీషియా దినోత్సవం

శస్త్రచికిత్స సమయంలో రోగికి నొప్పి తెలియకుండా ఉండడం కోసం అనస్థీషియా ఇస్తారు. దీంతో రోగి కదలకుండా, శస్త్రచికిత్స సమయంలో డాక్టర్లకు సహకరిస్తాడు. అనేకమంది శస్త్రచికిత్స అంటే భయపడతారు. దీంతో మానసికంగా ఒత్తిడికి గురవుతారని వైద్యులు చెబుతున్నారు. ఇలాంటివారికి అనస్థీషియా ఇవ్వడం వల్ల శస్త్రచికిత్స సమయంలో ఏం జరిగిందో తెలియకపోవడంతో తర్వాత ఎలాంటి ఒత్తిడికి గురి కాకుండా ఉంటారు. ముఖ్యంగా సర్జరీ సమయంలో రోగి హృదయ స్పందన, రక్తపోటు, శ్వాస వంటి క్రియలను అనస్థీషియాలజిస్టులు గమనిస్తూ సురక్షితంగా సర్జరీ పూర్తి చేస్తారని నిపుణులు చెబుతున్నారు.

ఏయే సందర్భాల్లో మత్తు ఇస్తారు..?

చిన్నస్థాయి శస్త్రచికిత్స (దంతాలు తీయడం వంటివి)ల నుంచి పెద్దపెద్ద శస్త్రచికిత్సలు (ఉదా: గుండె, మెదడు, కీళ్ల శస్త్రచికిత్స) వరకు అన్ని రకాల శస్త్రచికిత్సల్లో నొప్పి తీవ్రతను బట్టి ట్యాబ్లెట్/ఇంజక్షన్ ఇస్తారు. క్యాన్సర్ వంటి రోగులు తీవ్రమైన నొప్పితో ఉంటారు. అలాంటి వారికి నొప్పి నివారిణిగా (లేబర్ పెయిన్), ప్రసవ సమయంలో ప్రసవ నొప్పిని తగ్గించడానికి (ఎపిడ్యూరల్) వంటి అనస్థీషియా ఇస్తారని వైద్యులు వెల్లడించారు. ఎండోస్కోపీ, కోలోస్కోపీ వంటి పరీక్షల సమయంలో అనస్థీషియా ఇస్తారు. అంటే సమయాన్ని బట్టి అనస్థీషియా మూడు రకాలుగా ఇస్తారు. **లోకల్ అనస్థీషియా..** శరీరంలోని ఒక చిన్న భాగానికి మాత్రమే ఇస్తారు. ఉదా: దంతాలకు చికిత్స చేసినప్పుడు, చిన్న చిన్న దెబ్బలు తగిలినప్పుడు కుట్లు వేయడానికి/శస్త్ర చికిత్స చేసే సమయంలో ఇస్తారు. **రీజనల్ అనస్థీషియా..** శరీరంలోని పెద్ద భాగానికి (కాలు, చేయి విరిగినప్పుడు) ఇస్తారు. ప్రసవ సమయంలో ఇచ్చే ఎపిడ్యూరల్‌నే ఈ సమయంలో ఎక్కువగా వాడుతారు. ఇక **జనరల్ అనస్థీషియా..** దీన్ని ఇవ్వడం వల్ల రోగి పూర్తిగా మత్తులోకి వెళ్తాడు. పెద్ద స్థాయిలో అంటే గుండె, మెదడు, శరీరంలో సున్నితమైన భాగాలకు శస్త్రచికిత్స నిర్వహించినప్పుడు ఇస్తారు. అనస్థీషియాను ఆధునిక వైద్యశాస్త్రంలో ఒక అద్భుత ఆవిష్కరణగా వైద్యులు చెబుతున్నారు. అనస్థీషియా లేకపోతే నేడు నిర్వహించే అనేక రకాల కఠినమైన శస్త్రచికిత్సలు నిర్వహణ సాధ్యమయ్యేది కాదని వైద్యులు చెబుతున్నారు. అనస్థీషియా రోగుల నొప్పి, బాధ నుంచి ఉపశమనం కలిగించి, వైద్యులు శస్త్రచికిత్సను సులభంగా, సురక్షితంగా నిర్వహించడానికి ముఖ్యకారకంగా ఉపయోగపడుతుంది.

ప్రజల్లో అవగాహన కల్పించాలి: డాక్టర్ తారకప్రసాద్



అనస్థీషియాపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఇండియన్ సొసైటీ ఆఫ్ అనస్థీషియాలాజిస్ట్ రాష్ట్ర అకడమిక్ చైర్మన్ డాక్టర్ ఉప్పలేటి తారకప్రసాద్ అన్నారు. నగరంలోని ఒక హోటల్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నగరంలోని అన్ని బ్రాంచీల్లో సీపీఆర్ కార్డియో పల్మనరీ రీసక్లనేషన్‌పై, సీవోఎల్ఎస్ కంప్రెషన్ ఓన్లీ లైఫ్ సపోర్ట్ మీద ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఆపరేషన్ సమయంలో రోగులు అనస్థీషియా గురించి భయపడుతుంటారని వారి భయాన్ని తొలగించాల్సిన బాధ్యత డాక్టర్స్‌పై ఉందన్నారు. ప్రపంచంలో అన్ని దేశాల్లో నేడు అనస్థీషియా డే జరుపుకుంటారని, ఇక్కడ జరిగే వేడుకలకు డాక్టర్ ఎస్ఎస్‌సీ చక్రరావు, డాక్టర్ భీమేశ్వర్, డాక్టర్ కామేశ్వరరావు, డాక్టర్ కుచేలబాబు పాల్గొంటారన్నారు.

జోగిని తక్షణమే అరెస్టు చేయాలి

- ఫేక్ వాట్సాప్ చాటింగ్‌పై పోలీసులకు ఫిర్యాదు చేస్తాం: కూటమి నేతలు

ఇబ్రహీంపట్నం/జి.కొండూరు, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): కల్తీమద్యం కేసులో ఏ1 ముద్దాయి అద్దెపల్లి జనార్దనరావుతో వాటాట్సాట్సాప్ చాటింగ్‌లో దొరికిన మాజీమంత్రి, వైసీపీ నేత జోగి రమేష్ అదే చాటింగ్‌ను ఏఐ టెక్నాలజీ వాడి మంత్రి లోకేశ్, మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్, పోసాని కోటేశ్వరరావుతో జనార్దనరావు వాటాట్సాట్సాప్ చాటింగ్ చేసినట్టు సృష్టించి తన అనుచరులతో సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేయిస్తున్న జోగిని తక్షణం అరెస్టు చేయకుంటే ఇలాంటి అనేక ఆగడాలు సృష్టిస్తాడని టీడీపీ నేత, కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు ధ్వజమెత్తారు. బుధవారం కొండపల్లి మున్సిపాలిటీ టీడీపీ కార్యాలయంలో ఆయన కూటమి నేతలతో కలిసి విలేకర్ల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ నేతలపై ఫేక్ వాటాట్సాట్సాప్ చాటింగ్స్‌ను ప్రచారం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని విజయవాడ సీపీకి ఫిర్యాదు చేయనున్నట్టు తెలిపారు. కూటమి నేతలు చుట్టుకుదురు శ్రీనివాసరావు, చనమోలు నారాయణరావు, చెరుకుమల్లి సురేష్, ధరణికోట విజయలక్ష్మి, కొత్తపల్లి ప్రకాష్, భయ్యా రాము, పాల్గొన్నారు.

బీసీ కులానికే కళంకం జోగి

నకిలీ మద్యం కేసులో అడ్డంగా దొరికిపోయి కులం కార్డు వాడుకొని బయటపడే ఎత్తుగడ వేస్తున్న మాజీ మంత్రి, వైసీపీ నేత జోగి రమేష్ అనే వ్యక్తి బీసీ కులానికే ఒక కళంకం లాంటి వ్యక్తి అని టీడీపీ జి.కొండూరు మండల నేతలు అన్నారు. బుధవారం జి.కొండూరులోని టీడీపీ మండల కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ జోగి తీసిన కల్తీ మద్యం గోతిలో అతనే పడ్డారన్నారు. మళ్లీ దొంగే దొంగ అని అరిచినట్టుగా వ్యవహరిస్తున్నాడన్నారు. పార్టీ మండలాధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి వేములకొండ వెంకటేశ్వరరావు, లంక నాగేశ్వరరావు (నాని), సీనియర్ నేత ఉయ్యూరు వెంకట నరసింహారావు, పంటాపంచల నరసింహారావు, మంచినేని రాజశేఖర్, బొర్రా అశోక్, కాజ బ్రహ్మయ్య, బాధినేని సీతారామరాజు, బూర్సు శివ, గాలి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పోలీసు కమిషనర్‌కు టీడీపీ నేతల ఫిర్యాదు

విజయవాడ: నకిలీ మద్యం తయారీ కేసులో ప్రధాన సూత్రధారి అద్దేపల్లి జనార్దనరావు మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్, మంత్రి లోకేశ్‌తో చాటింగ్ చేసినట్టు స్క్రీన్‌షాట్లను సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ టీడీపీ నేతలు పోలీసు కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబుకు బుధవారం ఫిర్యాదు చేశారు. పోసాని కోటేశ్వరరావుతో పాటు మరి కొందరు సీపీని కలిశారు. కొంతమంది వ్యక్తులు వారి ప్రతిష్టను దెబ్బతీయడానికి ఇలా చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇదే విషయమై మాజీ మంత్రి జోగి రమేష్ పోలీసు కమిషనర్ కార్యాలయంలో బుధవారం ఫిర్యాదు చేశారు. జనార్దనరావు వీడియోలో పేర్కొన్నట్టుగా నకిలీ మద్యం తయారీతో తనకు ఎలాంటి సంబంధం లేదన్నారు. తన ప్రతిష్టకు భంగం కలిగేలా సామాజిక మాధ్యమాల్లో ట్రోల్స్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.



సీపీ రాజశేఖరబాబుకు ఫిర్యాదు అందిస్తున్న టీడీపీ నేతలు

గొల్లపూడిలో విజిలెన్స్ దాడులు

- రూ.36లక్షల విలువైన విదేశీ సిగిరెట్ల బండిల్స్ స్వాధీనం

విద్యాధరపురం, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): విదేశాలకు చెందిన సిగరెట్లు బిల్లులు లేకుండా ఇతర ప్రాంతాల నుంచి పలు ట్రాన్స్‌పోర్టుల్లో అక్రమంగా విజయవాడకు తరలించి ఇక్కడ నుంచి లోకల్ ట్రాన్స్‌పోర్టుల ద్వారా పలు ప్రాంతాలకు రవాణా చేస్తున్న గొల్లపూడి కమర్షియల్ మార్కెట్ ప్రాంగణంలోని లోకల్ ట్రాన్సుపోర్టులపై విజిలెన్స్ అధికారులు దాడి చేసి సుమారు రూ.36 లక్షల విలువైన విదేశీ సిగరెట్ల బండిల్స్‌ను స్వాధీనం చేసుకున్న ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కొందరు సిగరెట్ల వ్యాపారులు అనధికారికంగా బిల్లులు లేకుండా ఈ విదేశీ సిగరెట్లను దొంగచాటుగా విజయవాడకు తీసుకువచ్చి ఎక్కువ ధరలకు విక్రయిస్తున్నారు. ఈ సమాచారం విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఉన్నతాధికారులకు తెలిసింది. దీంతో అధికారులు పలు లోకల్ ట్రాన్స్‌పోర్టులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో కమర్షియల్ మార్కెట్‌లోని షాపు నెం.42 విజయలక్ష్మి డెయిలీ పార్సిల్ సర్వీసెస్, షాపు నెం. 59 అవని ట్రాన్స్‌పోర్టు, షాపు నెం.99 ధనలక్ష్మీ డెయిలీ పార్సిల్ సర్వీస్, షాపు నెం.197 శ్రీహనుమాన్ లారీ ట్రాన్స్‌పోర్టు, షాపు నెం.200 పద్మావతి డెయిలీ పార్సిల్ సర్వీస్‌లో విదేశీ సిగరెట్ల బండిల్స్ దిగుమతి చేసుకుని ఆ బండిల్స్‌ను ఇతర ప్రాంతాలకు తరలించేందుకు ప్రయత్నిస్తున్నట్టు విజిలెన్స్ అధికారులకు తెలిసింది. దీంతో ఈనెల 13న ఉన్నతాధికారుల ఆదేశాలతో సీఐ, ఎస్ఐలు తమ సిబ్బందితో వెళ్లి ఆయా ట్రాన్స్‌పోర్టులపై దాడులు చేశారు. విజయలక్ష్మి డెయిలీ పార్సిల్ సర్వీసెస్‌లో మూడు గన్నీ బోరీలు, అవని ట్రాన్స్‌పోర్టులో మూడు, ధనలక్ష్మీ డెయిల్ పార్సిల్ సర్వీస్‌లో 6, హనుమాన్ లారీ ట్రాన్స్‌పోర్టులో 3, పద్మావతి డెయిల్ పార్సిల్ సర్వీస్‌లో అయిదు గన్నీ బోరీలు అధికారులకు లభించాయి. మొత్తం 20 గన్నీ బోరీల్లో విదేశీ సిగరెట్లు విలువ సుమారు రూ.36 లక్షలున్నట్టు తెలిసింది. స్వాధీనం చేసుకున్న సిగరెట్లను విజిలెన్స్ అధికారులు సంబంధిత అధికారులకు అప్పగించి ట్రాన్స్‌పోర్టు నిర్వాహకులు, సిబ్బందిపై కేసు నమోదు చేశారు. ఈ వ్యవహారాన్ని బయటకు రానీయకుండా అధికారులు గోప్యంగా ఉంచటంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.



అధికారులు లోకల్ ట్రాన్స్‌పోర్ట్‌లో స్వాధీనం చేసుకున్న విదేశీ సిగరెట్లు

అభివృద్ధిని అడ్డుకోవటం అసాధ్యం: నాగుల్‌మీరా

వన్‌టౌన్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని అడ్డుకోవటం అసాధ్యమని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. బుధవారం గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో నాగుల్ మీరా మీడియా సమావేశంలో మాట్లాడారు. అమెరికాలోని అతిపెద్ద సంస్థ అయిన గూగుల్‌ను రాష్ట్రానికి తీసుకురావటంతో మంత్రి లోకేశ్ కీలకపాత్ర పోషించారని కొనియాడారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేశ్ నాయకత్వంలో ప్రధాన మంత్రి మోదీ సహకారంతో రాష్ట్రం శరవేగంగా ముందుకు వెళ్లటం ఖాయమన్నారు.

గూగుల్ రాకతో రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి

చిట్టినగర్: గూగుల్ రాకతో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి, చెందుతుందని నగరాల వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మరుపిళ్ల తిరుమలేష్ అన్నారు. బుధవారం కొత్తపేట నెహ్రూబొమ్మ సెంటర్ 51వ డివిజన్ టీడీపీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అభివృద్ధి వికేంద్రీకరణ మాటలకే పరిమితం చేయకుండా శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ అహర్నిశలు శ్రమించి ప్రపంచ ప్రసిద్ధి కంపెనీలను రాష్ట్రానికి తెస్తున్నారన్నారు. డైరెక్టర్లు సుకాశి కిరణ్‌కుమార్, బెవర సాయి సుధార్ పాల్గొన్నారు.



కూచిపూడి నాట్య తేజం వెంపటి

విజయవాడ కల్చరల్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): సిద్ధేంద్ర యోగి నుంచి ప్రారంభమైన కూచిపూడి నాట్య సంప్రదాయాన్ని విశ్వవ్యాప్తం చేసిన మహానుభావుల్లో పద్మభూషణ్ డాక్టర్ వెంపటి చినసత్యం అగ్రగణ్యులని నాట్యాచార్యుడు చింతా రవి బాలకృష్ణ అన్నారు. భారత శాస్త్రీయ నృత్యాల్లో కూచిపూడి నాట్యానికి సమున్నత ప్రతిష్టను కల్పిస్తూ, శాస్త్రతను కాపాడుతూ కొత్త ప్రయోగాలతో నాట్యానికి కొత్త దిశనిచ్చిన మహానుభావుడన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ భాషా, సాంస్కృతిక శాఖ, అమరావతి శాస్త్రీయ నాట్యాచార్యుల సంఘం, ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాలల సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం ఆ కళాశాల ప్రాంగణంలో పద్మభూషణ్ వెంపటి చినసత్యం 96వ జయంత్యుత్సవాలు వైభవంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ సీ జ్యోతిర్మయి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కూచిపూడి సిద్ధేంద్ర యోగి కళాపీఠం వైస్ ప్రిన్సిపాల్ చింతా రవిబాలకృష్ణ, ఇతర నాట్యాచార్యులు పాల్గొన్నారు. అమరావతి శాస్త్రీయ నాట్యాచార్యుల సంఘం సభ్యులు, నాట్యాచార్యులు పద్మశ్రీ హేమంత్, చిముడూరి అజయ్‌కుమార్, త్రినాథాచారి, రాయన శ్రీనివాసరావు, హవీషా, అనూష, యల్లాజోస్యుల అనురాధ, దేవరకొండ చంద్రశేఖర్, చదలవాడ ఆనంద్ తమ శిష్యులతో కలిసి దాదాపు 150 మందికి పైగా నర్తకులు పాల్గొని నాట్యగురువు వెంపటి చినసత్యంకు నృత్య నీరాజనం అర్పించారు. బ్రహ్మాంజలి, జతిస్వరం, హిందోళం తిల్లానా వంటి అంశాలతో ఆహ్లాదకరంగా సాగిన ఈ బృంద నృత్య సమర్పణకు ప్రేక్షకులు ఘనంగా అభినందించారు.

చెత్త లిఫ్టింగ్ యార్డు వద్ద ఉద్రిక్తత

- రోడ్డుపై చెత్త వేస్తుండగా ఆటోనగర్ కార్మికుడిపై పడటంతో ఆందోళన
- ఆటోనగర్ కార్మికులు, తాడిగడప మున్సిపల్ సిబ్బంది వాగ్వాదం
- అసిస్టెంట్ కమిషనర్, పోలీసులు సర్దిచెప్పడంతో తాత్కాలిక తెర

ఆటోనగర్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): జవహర్ ఆటోనగర్-తాడిగడప మున్సిపాలిటీకి సరిహద్దుగా గుంటుతిప్ప డ్రెయిన్‌రోడ్డులోని చెత్త లిఫ్టింగ్ యార్డు వద్ద బుధవారం ఆటోనగర్‌లోని కార్మికులకు, తాడిగడప మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది మధ్య గొడవ జరిగి ఉద్రిక్త వాతావరణం నెలకొంది. తాడిగడప మున్సిపాలిటీ పరిధిలో సేకరించిన చెత్తను గుంటుతిప్ప డ్రెయిన్‌రోడ్డులోని చెత్త లిఫ్టింగ్ యార్డుకు తెచ్చి రోడ్డు మార్జిన్‌లో వేస్తుండగా అటుగా వెళుతున్న ఆటోనగర్ కార్మికుడిపై పడింది. దీంతో ఆ కార్మికుడికి, వాహనం నుంచి చెత్తకార్పే సిబ్బందికి వాగ్వాదం జరిగింది. దీంతో ఆటోనగర్‌లోని కార్మిక సంఘాల నేతలు, కార్మికులు రావడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. తాడిగడప మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ కిరణ్‌తోపాటు పెనమలూరు పోలీసులు అక్కడకు చేరుకుని ఇరువర్గాలతో మాట్లాడి గొడవను సర్దుబాటు చేశారు. కిరణ్ ఐలా మాజీ చైర్మన్ సుంకర దుర్గాప్రసాద్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా సుంకర దుర్గాప్రసాద్ ఆంధ్రజ్యోతి ప్రతినిధితో మాట్లాడుతూ తాడిగడప మున్సిపాలిటీ వారు తెచ్చిన చెత్తను యార్డుకి తీసుకువెళ్లకుండా రోడ్డుపైనే గ్రేడింగ్ చేస్తున్నారని, దీంతో గుంటుతిప్ప డ్రెయిన్‌రోడ్డు ప్రాంతం చెత్తతో నిండి అటుగా వెళ్లేవారిపై పడి ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఆ ప్రాంతం నుంచి వచ్చే దుర్వాసనతో కార్మికులు ఇబ్బంది పడుతున్నారన్నారు. అధికారులు దృష్టిసారించి రోడ్డుపై చెత్తను డంపింగ్ చేయకుండా యార్డులోని తీసుకువెళ్లేలా చర్యలు తీసుకోవాలని దుర్గాప్రసాద్ విజ్ఞప్తి చేశారు.





చెత్త లిఫ్టింగ్ యార్డు వద్ద ఆందోళన చేస్తున్న ఆటోనగర్‌లోని కార్మికులు

రేపు టీటీడీ గీతాశ్లోక కంఠస్థ పోటీలు

విజయవాడ కల్చరల్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): తిరుమల తిరుపతి దేవస్థానాల హిందూ ధర్మ ప్రచార పరిషత్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో గీతా జయంతిని పురస్కరించుకుని విద్యార్థులు, యువతలో ధార్మిక చైతన్యం, నైతిక విలువలు పెంపొందించే దిశగా శ్రీమద్ భగవద్గీత పోటీలు నిర్వహించినట్టు ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం ఆయన కార్యాలయంలో పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ నవంబర్ 25న ఉదయం 9 గంటలకు గాంధీనగర్‌లోని చిట్టూరి హైస్కూల్ ప్రాంగణంలో ఈ పోటీలు జరుగుతాయన్నారు. టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్ ప్రోగ్రాం అసిస్టెంట్ సీవీకే ప్రసాద్ మాట్లాడుతూ గీతాశ్లోక కంఠస్థ పోటీలు మూడు విభాగాలుగా నిర్వహిస్తున్నామని, 6 నుంచి 9వ తరగతి వరకు ఉన్న విద్యార్థులకు 14వ అధ్యాయం "గుణత్రయ విభాగ యోగము"లోని శ్లోకాల ఆధారంగా పోటీలు జరుగుతాయన్నారు. 10వ తరగతి, ఇంటర్ విద్యార్థులకు 16వ అధ్యాయం "దైవాసుర సంపద్విభాగ యోగము"లోని శ్లోకాల ఆధారంగా పోటీలు ఉంటాయని, 18 నుంచి 45 ఏళ్ల మధ్య వయస్కుల కోసం "నిత్యజీవితంలో భగవద్గీత" అనే అంశంపై విశ్లేషణాత్మ ప్రసంగ పోటీలు జరుగుతాయన్నారు. ప్రథమ బహుమతిగా రూ.1,116, 2వ బహుమతి రూ.816, తృతీయ బహుమతి రూ.516 నగదుతో పాటు విజేతలకు సర్టిఫికెట్లు అందజేయనున్నట్టు తెలిపారు. బ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గార్లపాటి విజయకుమార్, టీటీడీ జిల్లా ధార్మిక కమిటీ సభ్యులు వెంకట బాలకోటేశ్వరరావు, నండూరి వెంటక తాండవ కృష్ణ పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బొండా ఉమా

సూపరింటెండెంట్‌కు 'రెండేళ్ల' బెదిరింపులు

విజయవాడ, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వాసుపత్రిలో ఆవరణలో ఆకలిరాజ్యం పేరుతో క్యాంటీన్ నడుస్తోంది. దీని అద్దె గడువు ఈనెల 24తో ముగుస్తుంది. మంగళవారం జరిగిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో రూపొందించిన అజెండాలో ఈ అంశాన్ని అధికారులు ప్రస్తావించారు. క్యాంటీన్‌కు ఏడాది గడువును పెంచాలని కలెక్టర్ ఆదేశించారు. నిర్వాహకులు సంతృప్తి చెందలేదు. రెండేళ్లపాటు పెంచాలని ఆసుపత్రి అధికారులపై ఒత్తిడి తెచ్చారు. సూపరింటెండెంట్ అంగీకరించలేదు. ఈ నేపథ్యంలో మంగళవారం రాత్రి కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు తన ఇంటికి వచ్చి బెదిరించారని సూపరింటెండెంట్ మాచవరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనికి కౌంటర్‌గా ఆకలిరాజ్యం క్యాంటీన్ యజమాని ముప్పూరి హరీష్ మాచవరం పోలీసులకు మరో ఫిర్యాదు చేశారు. పాత ప్రభుత్వాసుపత్రిలో పనిచేసే హాక్‌మాన్ అనే వ్యక్తి క్యాంటీన్ టెండర్ దక్కకపోవడంతో తమను ఇబ్బంది పెడుతున్నాడని ఫిర్యాదు చేశాడు. దాన్ని దృష్టిలో పెట్టుకుని సూపరింటెండెంట్ ఇంటికి వెళ్లి తమ క్యాంటీన్ పేరును ఉపయోగించి ఆయన్ను బెదిరించినట్టు ఫిర్యాదులో పేర్కొన్నాడు.

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	130, 139, 150
చికెన్ విత్ స్కిన్	248
చికెన్ స్కిన్‌లెస్	258

నెక్ కోడిగుడ్డు ధర (100)
విజయవాడ జోన్ రైతు ధర రూ. 550

18 నుంచి బాక్స్ టెన్నిస్‌బాల్ టోర్నమెంట్

విజయవాడ స్పోర్ట్స్, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): ఎల్ఆర్ కన్వెన్షన్ అండ్ రిసార్ట్స్ ఆధ్వర్యంలో ఈనెల 18నుంచి 22వరకు బాక్స్ టెన్నిస్‌బాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు ఎల్ఆర్ కన్వెన్షన్ చైర్మన్ దొంతిరెడ్డి లక్ష్మణరెడ్డి తెలిపారు. నున్నలోని కన్వెన్షన్‌లో బుధవారం జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఆసక్తిగల జట్లు ఈనెల 17లోగా వారి వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. టోర్నమెంట్‌లో గెలిచిన జట్టుకు, మ్యాన్‌ఆఫ్ ది మ్యాచ్, మ్యాన్ ఆఫ్ ది సీరిస్ బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. విన్నర్, రన్నర్ జట్ల క్రీడాకారులకు పైపుల్ రోడ్డులోని స్మై క్రికెట్ అకాడమీలో ఉచిత శిక్షణ అందజేయనున్నట్లు తెలిపారు. ఎంట్రీ ఫీజు లేదని, వివరాలకు 8008007080, 8074353466లో సంప్రదించాలని తెలిపారు. ఆర్గనైజర్స్ మహేష్ బాబు, కోచ్ శ్రీనివాస్, వెంకటేశ్వర్లులు పాల్గొన్నారు.



సిబ్బందితో ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు

మీ సేవల ఫలితమే స్వచ్ఛ పురస్కారం

స్వీపింగ్, టాయిలెట్స్ సిబ్బందితో ఆర్టీసీ ఎండీ

బస్టేషన్, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): విజయవాడ పండిట్ నెహ్రూ బస్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న స్వీపింగ్, టాయిలెట్స్ సిబ్బంది సేవలతో రాష్ట్రస్థాయిలో స్వచ్ఛ సేవా పురస్కారం దక్కిందని ఏపీఎస్ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆర్టీసీ హౌస్‌లో ఎండీ స్వచ్ఛ అవార్డును సిబ్బందికి అందజేశారు. అనంతరం మాట్లాడుతూ సిబ్బంది కృషి ఫలితంగా ఈ అవార్డు వచ్చిందన్నారు. అనంతరం ఎండీ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (అడ్మిన్) రవివర్మ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆపరేషన్) అప్పలరాజు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఇంజనీరింగ్) చెంగల్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (జోన్-2) విజయరత్నం, ఎన్టీఆర్ జిల్లా ప్రాంతీయ రవాణా అధికారి ఎం.యేసుదానం, డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ సూర్య పవన్ కుమార్, అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ బి.శ్యామ్‌ప్రసాద్, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

గ్రేట్ అమరావతి

షాపింగ్ ఫెస్టివల్‌లో రోజూ లక్కీడ్రా

జాయింట్ కలెక్టర్ ఇలక్కియా

కలెక్టరేట్, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి) : నగరంలోని పున్నమిఘాట్‌లో ఈనెల 13న ప్రారంభమైన గ్రేట్ అమరావతి షాపింగ్ ఫెస్టివల్‌లో ప్రతిరోజూ లక్కీ డ్రా నిర్వహిస్తున్నామని, కొనుగోలుదారులు ఆకర్షణీయమైన బహుమతులు సొంతం చేసుకుంటున్నారని జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియా తెలిపారు. సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ అవగాహనా కార్యక్రమాల్లో భాగంగా షాపింగ్ ఫెస్టివల్‌లో ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఆటోమొబైల్, స్థానిక హస్తకళాకారుల ఉత్పత్తుల స్టాళ్లు ఉన్నాయని, ప్రజలు ఈ ఫెస్ట్‌ను సందర్శించి వినోదంతో పాటు ప్రత్యేక ఆఫర్లు, జీఎస్టీ సేవింగ్స్‌తో షాపింగ్ చేసుకోవచ్చని పేర్కొన్నారు. ప్రతి కొనుగోలుపై కూపన్లు అందించి ప్రతిరోజు లక్కీ డ్రా తీసి విజేతలను ఎంపిక చేసి ఆకర్షణీయ బహుమతులు అందచేస్తున్నట్లు తెలిపారు. ఫెస్టివల్ చివరిరోజు బంపర్ డ్రా నిర్వహించి విజేతకు స్కూటీ బహూకరించనున్నట్లు వెల్లడించారు. ఫెస్ట్‌ను విజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్న స్టాళ్ల యజమానులకు, సందర్శకులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు జేసీ ఇలక్కియా పేర్కొన్నారు.



బహుమతులు అందిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ, జేసీ ఇలక్కియా



కలాం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బొండా ఉమా

నేటి యువతకు ఆదర్శం అబ్దుల్ కలాం

జయంతి వేడుకలో ఎమ్మెల్యే బొండా ఉమా

అజిత్‌సింగ్‌నగర్, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): నేటియువతకు ఏపీజే అబ్దుల్ కలాం ఆదర్శమని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. అజిత్‌సింగ్‌నగర్ 59వ డివిజన్‌లోని ఎంకే బేగ్ నగరపాలకసంస్థ పాఠశాలలో బుధవారం జయంతి సందర్భంగా కలాం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడతూ కలాం రాష్ట్రపతిగా దేశానికి ఎనలేని సేవలు అందించారన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మైనం హుస్సేన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భవానీపురం: మాజీ రాష్ట్రపతి కలాం ఆశయాలను నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ అన్నారు. కబేళా ప్రభుత్వ జూనియర్ కాలేజీలో కలాం జయంతి వేడుకలు బుధవారం నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ బాజీ, పగడాల కృష్ణ, అవ్వారు బుల్లబ్బాయి, డాక్టర్ శ్రీలక్ష్మి, సోమేశ్వరరావు, విశ్వేశ్వరరావు, కందుల సుబ్రహ్మణ్యేశ్వరరావు, హుస్సేన్, షర్మిల, వెంకటేష్, కిషోర్, కాలేజీ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వెంకట్ పాల్గొన్నారు.

వన్‌టౌన్: వన్‌టౌన్ బ్రాహ్మణవీధిలోని వైసీపీ కార్యాలయంలో మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్పొరేటర్ రహమతున్నీసా తదితరులు పాల్గొన్నారు.

ఎన్డీఏ కార్యాలయంలో...

భవానీపురంలోని ఎన్డీఏ కార్యాలయంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ బాజీ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, దివ్యాంగురాలికి చేతికర్ర అందజేశారు. కూటమి నాయకులు దుర్వేసుల హుస్సేన్, పట్నాయక్, సుజనా మిత్ర తదితరులు పాల్గొన్నారు.



స్వర్గపురిని పరిశీలించిన కమిషనర్ ధ్యానచంద్ర

స్వర్గపురిల్లో సౌకర్యాల కల్పనపై నిర్లక్ష్యం వద్దు

వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర

కార్పొరేషన్, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): స్వర్గపురిలో స్నానగదులు, మరుగుదొడ్లకు వెంటనే మరమ్మతులు చేయాలని కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. బుధవారం కృష్ణలంక ప్రాంతంలోని మలేరియా ఆఫీస్ రోడ్డు, మస్జిద్ రోడ్డు, గంగానమ్మ గుడి, హై స్కూల్ రోడ్డు, పటమట ప్రాంతాలను అధికారులతో కలసి పరిశీలించారు. స్వర్గపురిని మొక్కలతో సుందరంగా తీర్చిదిద్ది పచ్చదానాన్ని పెంచాలన్నారు. స్వర్గపురికి వచ్చే వారికి కావాల్సిన సౌకర్యాలు, అవసరాలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నగర పరిధిలోని స్వర్గపురిలను అధికారులు పరిశీలించి ఎప్పటికప్పుడు వాటిలోని సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం పటమట లోని అన్న క్యాంటీన్‌ను పరిశీలించారు.పర్యటనలో జోనల్ కమిషనర్ కె.షమ్మీ, ఎస్టేట్ ఆఫీసర్ ఎ.శ్రీధర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.సామ్రాజ్యం, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ మోహన్ బాబు తదితరులు పాల్గొన్నారు.



శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న వీఎంసీ ప్రాజెక్టు ఆఫీసర్ వెంకటనారాయణ

ఆహార నాణ్యతపై వీధి వ్యాపారులకు శిక్షణ

వన్‌టౌన్, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): వీధివ్యాపారులు తప్పనిసరిగా ఆహార భద్రత, నాణ్యత ధ్రువీకరణ పత్రాలతో వ్యాపారాలు కొనసాగించాలని వీఎంసీ ప్రాజెక్టు ఆఫీసర్ పిడుగు వెంకట నారాయణ అన్నారు. తుమ్మలపల్లి కళాక్షేత్రంలో బుధవారం వీఎంసీ పరిధిలోని వీధి వ్యాపారులకు ఆహార భద్రత, నాణ్యత అథారిటీ ఆఫ్ ఇండియా రీజనల్ కార్యాలయం ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన వెంకటనారాయణ మాట్లాడుతూ వ్యాపారుల ఆర్థిక సహాయం కోసం పీఎం స్వనిధి 2.0 ద్వారా బ్యాంకు రుణాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. మొదటి విడత రూ.15వేలు, రెండో విడతగా రూ.25వేలు, మూడో విడతగా రూ.50వేలు, క్రెడిట్ కార్డు, ఆ కార్డులో రూ.30వేలు వినియోగించుకోవచ్చునని తెలిపారు. కార్పొరేషన్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఫుడ్ సేఫ్టీ ట్రైనర్ డాక్టర్ చాగంటి ఆంజనేయులు, ఆహార భద్రత, నాణ్యత అథారిటీ టెక్నికల్ ఆఫీసర్ కె.సాయిశివ, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ఎన్.రమేష్ బాబు, ఎస్‌బిఐ డిప్యూటీ మేనేజర్ జి.ఎన్.లక్ష్మణరావు, స్టేట్ బ్యాంక్ వీఎంసీ బ్రాంచ్ మేనేజర్ ఎస్.శివరాం, టౌన్ వెండింగ్ కమిటీ సభ్యులు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.



రాజ్ వట్టికూటితో గాంధీజీ హైస్కూల్ పూర్వ విద్యార్థులు

ఏఐపై విద్యార్థులు ఆసక్తి చూపాలి

గాంధీజీ హైస్కూల్ పూర్వ విద్యార్థి, ఎన్నారై రాజ్ వట్టికూటి

వన్‌టౌన్, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ) వేగవంతంగా అభివృద్ధి చెందుతున్నందున విద్యార్థులు ఆసక్తి చూపాలని గాంధీజీ హైస్కూల్ పూర్వవిద్యార్థి, ఎన్నారై రాజ్ వట్టికూటి అన్నారు. వన్‌టౌన్‌లోని గాంధీజీ నగరపాలక సంస్థ హైస్కూల్‌ను బుధవారం సందర్శించారు. హెచ్ఎం కె.మల్లికార్జున్‌రెడ్డితో పాఠశాలలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తాను చదివిన రోజులను గుర్తుచేసుకున్నారు. 1964 నుంచి 1967 వరకు గాంధీజీ పాఠశాలతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. హైస్కూల్‌కు 8 కంప్యూటర్లను అందించనున్నట్లు తెలిపారు. హెచ్ఎం, ఉపాధ్యాయులు రాజ్ వట్టికూటిని ఘనంగా సత్కరించారు.

గూగుల్‌తో సువర్ణ అధ్యాయం : బొండా ఉమా

అజిత్‌సింగ్‌నగర్ : విశాఖలో గూగుల్‌డేటా సెంటర్ ఏర్పాటు రాష్ట్ర చరిత్రలో సువర్ణ అధ్యాయమని ఎమ్మెల్యే బొండా ఉమా అన్నారు. సింగ్‌నగర్ టీడీపీ కార్యాలయంలో మాట్లా డుతూ డిజిటల్ ఇన్నోవేషన్, ఏఐ రంగాల్లో రాష్ట్రం ప్రత్యేక పాత్ర పోషించనుందన్నారు.

నలందలో ఎన్‌సీసీ క్యాడెట్ల ఎంపిక

లబ్బీపేట, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): యువతలో నాయకత్వ లక్షణాలు, ఐక్యత, దేశభక్తి పెంపొందించడంలో ఎన్‌సీసీ ముఖ్యపాత్ర వహిస్తుందని అడ్మిన్ ఆఫీసర్ కల్నల్ అజిత్‌సింగ్ థామస్ అన్నారు. నలంద డిగ్రీ కళాశాలలో బుధవారం ఎన్‌సీసీ యూనిట్ ఆధ్వర్యంలో ఎన్‌రోల్‌మెంట్ ఆఫ్ ఎన్‌సీసీ క్యాడెట్ల సెలక్షన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన క్యాడెట్లకు రిపబ్లిక్, థాల్ సైనిక్ క్యాంప్‌లను వివరించారు, అనంతరం జరిగిన సెలక్షన్స్‌లో 129మంది విద్యార్థులు పాల్గొనగా 45మందిని ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం.అనురాధ, ఎన్‌సీసీ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ బలెందర్ సింగ్, ఏఎన్‌వో లెఫ్టినెంట్ కె.సుధాకర్, సుబేదార్ భూపాల్‌రెడ్డి, స్వాప్నిల్ సావంత్ తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల చెంతకు బాలిక

రైల్వేస్టేషన్, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): విజయవాడ రైల్వేస్టేషన్‌లో తప్పిపోయిన గాజువాకకు చెందిన దాసరి రష్మితను రైల్వే పోలీసులు గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించిన ఘటన బుధవారం జరిగింది. విశాఖ జిల్లా గాజువాకకు చెందిన దాసరి సత్యనారాయణ కుటుంబ సభ్యులతో కలిసి దుర్గమ్మను దర్శించుకోవటానికి బుధవారం విజయవాడ స్టేషన్‌లో దిగారు. సత్యనారాయణ లగేజీని ఒకటో నెంబరు ప్లాట్‌ఫారంలోని క్లోక్ రూమ్‌లో భద్రపరిచేందుకు కుటుంబసభ్యులతో వెళుతుండగా కుమార్తె రష్మిత తప్పిపోయింది. ఎంత వెతికినా కనిపించలేదు. దాంతో జీఆర్‌పీ పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే స్పందించి గంట వ్యవధిలోనే రష్మితను కనుగొని పాప తల్లిదండ్రులకు అప్పగించారు.



బాలికను తల్లిదండ్రులకు అప్పగించిన రైల్వే పోలీసులు

రౌడీ షీటర్ వీరంగం

చిట్టినగర్, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): కొత్తపేట కేటీరోడ్డులో రౌడీ షీటర్ వీరంగం చేశాడు. స్నేహితుడితో గొడవ పడి రోడ్డుపైనే మద్యం సీసాతో దాడిచేసి తీవ్రంగా గాయపరిచాడు. కొత్తపేట వాగుసెంటర్‌కు చెందిన రౌడీషీటర్ నాగబాబు తన స్నేహితుడితో కలిసి బుధవారం పూటుగా మద్యం తాగారు. ఆటోలో కేటీరోడ్డులోని విజయ వైన్స్ వద్దకు వచ్చారు. అక్కడ కూడా మరలా మద్యం తాగారు. ఆ తరువాత ఇద్దరి మధ్య మాట మాట పెరగటంతో రౌడీషీటర్ నాగబాబు మద్యం సీసాతో స్నేహితుడిపై దాడి చేశాడు. అంతటితో ఆగకుండా నాగబాబు తన శరీరంపై పొడుచుకున్నాడు. ఈ ఘటన స్థానికులను భయభ్రాంతులకు గురిచేసింది. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఇద్దరిని చికిత్స నిమిత్తం విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఆటో డ్రైవర్‌పై కేసు

విద్యాధరపురం: వివాహితతో అసభ్యకరంగా మాట్లాడిన ఆటో డ్రైవర్ వెంకటేశ్వరరావుపై బుధవారం పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. రాయనపాడుకు చెందిన వెంకటేశ్వరరావు ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. గత నెల 26న వివాహిత రాయనపాడులోని పుట్టింటి వద్ద నుంచి వెంకటేశ్వరరావు ఆటోలో గొల్లపూడిలోని ఇంటికి బయలుదేరింది. ఆటో దిగి లోపలకి వెళుతుండగా డ్రైవర్ ఆమె ఇంటి గుమ్మం వద్దకు లగేజీ తీసుకుని వెళ్లి ఇంటిలో ఎవరూ లేరా, ఇంటిలో సీసీ కెమెరా ఉందా? అని అడిగాడు. ఆమె నీకు ఎందుకని ప్రశ్నించగా, నువ్వు అంటే నాకిష్టం అంటూ అసభ్యకరంగా మాట్లాడాడు. విషయాన్ని భర్త, ఆమె తల్లికి చెప్పి పోలీసులకు ఫిర్యాదు చేయగా డ్రైవర్ వెంకటేశ్వరరావు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వ్యాపారికి గాయాలు...

ద్విచక్ర వాహనం పై వెళుతున్న ఓ వ్యాపారికి మరో ద్విచక్రవాహనంలో ప్రయాణించిన వ్యక్తి ఢీకొనటంతో ఆ వ్యాపారికి తీవ్ర గాయాలైనట్లు బుధవారం భవానీపురం పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. వీర వెంకట రాజ మణికంఠ భవానీపురం నేతాజీ స్కూల్ రోడ్డులో నివాసం ఉంటున్నాడు. మణికంఠ ఈనెల 10 న వ్యాపారం ముగించుకుని బైక్ పై ఇంటికి వెళుతుండగా ఆర్టీసీ వర్క్‌షాప్ వద్ద గుర్తు తెలియని ఓ వ్యక్తి బైక్ పై వచ్చి ఢీకొన్నాడు. ఈ ఘటనలో మణికంఠకు తీవ్ర గాయాలయ్యాయి. బంధువులు, కుటుంబ సభ్యులు ప్రైవేటు ఆసుపత్రికి తీసుకువెళ్లారు. బాధితుడు భార్య దివ్య పోలీసులకు ఫిర్యాదు చేయగా దర్యాప్తు చేస్తున్నారు.

బాలుడిని వేధించిన ఆకతాయిలు

అజిత్‌సింగ్‌నగర్: అజిత్‌సింగ్‌నగర్‌కు చెందిన కొందరు ఆకతాయిలు బాలుడిపై పైశాచికంగా ప్రవర్తించిన ఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది. సోషల్ మీడియాలో అవి విస్తృతంగా రావటంతో పోలీసులు బాలుడిని స్టేషన్‌కు పిలిపించి విచారిస్తున్నారు. బాలుడు(16) క్యాంటీన్‌లో పార్ట్‌టైం చేస్తున్నాడు. రోజూ ఇంటి నుంచి క్యాంటీన్‌కు వెళ్లి వచ్చే సమయంలో వివేకనంద స్కూల్, లెనిన్ సెంటర్‌లో కొందరు ఆకతాయిలు బాలుడిని రోజుకోలా వేధిస్తున్నారు. మంగళవారం ముగ్గురు కలిసి బాలుడి జుట్టును టిమ్మర్‌తో కత్తిరించారు. మీసాలకు ఫేవీక్విక్ అంటించి బలవంతంగా లాగి ఇబ్బందులకు గురిచేశారు. దీనిపై పోలీసులు విచారిస్తున్నారు.



చేతుల శుభ్రత ప్లకార్డులను ప్రదర్శిస్తున్న ప్రభుత్వాసుపత్రి వైద్యులు, వైద్య కళాశాల అధ్యాపకులు

చేతుల శుభ్రతతో రోగనిరోధక శక్తి పెంపు

ప్రభుత్వాసుపత్రి, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): చేతులను పరిశుభ్రంగా ఉంచుకుంటే రోగ నిరోధక శక్తి పెరుగుతుందని ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎ.వెంకటేశ్వరరావు సూచించారు. గ్లోబల్ హ్యాండ్ హైజీన్ డే సందర్భంగా ఆసుపత్రిలో చేతుల పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ మాట్లాడుతూ చేతుల ద్వారా కొన్ని వ్యాధులు సంక్రమిస్తాయని, చేతులను నిత్యం శుభ్రంగా ఉంచుకుంటే చాలా వరకు రోగాలు దరిచేరవన్నారు. ప్రతి ఒక్కరూ చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో భాగంగా మైక్రో బయాలజీ విభాగం అధ్యాపకులు చేతులు శుభ్రం చేసుకునే సరైన పద్ధతులను ప్రదర్శించారు ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ జి.వి.వి.ఎస్. సత్యనారాయణ, ఏడీ జయలక్ష్మీ, అధ్యాపకులు డాక్టర్ ప్రశాంతి, డాక్టర్ అంకిత, నర్సింగ్ సూపరింటెండెంట్ విజయలక్ష్మీ, నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రముఖ చిత్రకారుడు సన్నాల సత్యనారాయణ కన్నుమూత



విజయవాడ కల్చరల్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): నగరానికి చెందిన ప్రముఖ చిత్రకారుడు, ఆంధ్ర అకాడమీ ఆఫ్ ఆర్ట్స్ ఉపాధ్యక్షుడు సన్నాల సత్యనారాయణ వరప్రసాద్ మంగళవారం రాత్రి హైదరాబాద్‌లో గుండెపోటుతో కన్నుమూశారు. ఆయన పార్థివ దేహాన్ని విజయవాడకు తీసుకువచ్చి బుధవారం అంత్యక్రియలు నిర్వహించారు. 1972 నుంచి చిత్ర కళాభివృద్ధి కోసం నిరంతర కృషి చేసిన వరప్రసాద్ ఆంధ్ర అకాడమీ ఆఫ్ ఆర్ట్స్ ద్వారా 53 సంవత్సరాలుగా కళారంగానికి సేవలందించారు. ప్రముఖ పోట్రేట్ చిత్రకారుడిగా ఆయన గీసిన చిత్రాలు అనేక ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలను అలంకరిస్తున్నాయి. ఆయన సినీ బ్యానర్ ఆర్టిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పనిచేశారు. కొప్పాడ వేణుగోపాల్ వద్ద చిత్రకళలో శిక్షణ పొందిన వరప్రసాద్, ఎం.ఎస్ మూర్తితో కలిసి ఆంధ్ర అకాడమీ ఆఫ్ ఆర్ట్స్ అభివృద్ధికి విశేష కృషిచేశారు. ఆయన మరణం చిత్రకళారంగానికి తీరని లోటని ఆంధ్ర అకాడమీ కార్యదర్శి ఎం.వి సాయిబాబు, ఫోరం ఫర్ ఆర్టిస్ట్ అధ్యక్షుడు సునీల్‌కుమార్, ఇతర కళాసంస్థలు నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.



బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	130, 139, 150
చికెన్ విత్ స్కిన్	248
చికెన్ స్కిన్‌లెస్	258

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ.550

ఘనంగా సీతారాముల శాంతి కల్యాణం

పెనుగొలను(గంపలగూడెం), అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): పెనుగొలను శివారు మెట్టగుట్టలోని, శేషచల శ్రీనివాసస్వామి ఆలయంలో బుధవారం సీతారామస్వాముల శాంతి కల్యాణం నిర్వహించారు. దంపతులు కన్యాదానం పీటలపై కూర్చొని వేదమంత్రాల నడుమ కల్యాణాన్ని కన్నుల పండువగా నిర్వహించారు.



సీతారాముల శాంతి కల్యాణం

అబ్దుల్ కలాం సేవలు నేటి యువతకు ఆదర్శనీయం



అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పిస్తున్న టీడీపీ నాయకులు

మైలవరం, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): ఏపీజే అబ్దుల్ కలాం నేటి యువతకు ఆదర్శనీయమని టీడీపీ నేతలు అన్నారు. కలాం జయంతి కార్యక్రమాన్ని పట్టణ టీడీపీ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండల అధ్యక్షుడు జె.గోపాలస్వామి, ప్రధాన కార్యదర్శి దూరు బాలకృష్ణ, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడులిత్‌ష్, పట్టణ అధ్యక్షుడు షేక్ కరీందాదా, ప్రభుత్వ ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ ప్రసాద్ పాల్గొన్నారు.



గొల్లపూడిలో అబ్దుల్ కలాం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న టీడీపీ నేతలు

మైలవరం: లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్, కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మాజీ రాష్ట్రపతి, విద్యావేత్త, అబ్దుల్ కలాం జయంతి వేడుక నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

గంపలగూడెం : పెనుగొలను, గంపలగూడెం గ్రామాల్లో మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్‌కలాం జయంతి ఘనంగా నిర్వహించారు. కృష్ణవేణి స్కూల్‌లో కలాం చిత్రపటానికి పూలమాలు వేసి నివాళి అర్పించారు. ఊటుకూరు నారాయణ రావు, అనుషా, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గొల్లపూడి: గొల్లపూడి ఎమ్మెల్యే కార్యాలయంలో బుధవారం కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సుబ్బారావు, గొల్లపూడి ఏఎంసీ చైర్మన్ నర్రా వాసు, టీడీపీ గొల్లపూడి గ్రామ శాఖ అధ్యక్షుడు నారద పాల్గొన్నారు.

తిరువూరు: టీడీపీ కార్యాలయంలో మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్‌కలాం చిత్రపటానికి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో పట్టణ, మండల టీడీపీ అధ్యక్షులు మల్లేల శ్రీనివాస్, దుబ్బాకు వెంకటేశ్వర్లు, కందిమళ్ల శేషగిరిరావు, కొత్తపల్లి ఆనంద్‌స్వరూప్, షేక్ అబ్దుల్‌హుస్సేన్, గత్తం నాగేశ్వరరావు, పర్వతం శ్రీనివాస రావు పాల్గొన్నారు.



గంపలగూడెంలో కలాం చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న విద్యార్థులు



తిరువూరులో కలాం చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న టీడీపీ నాయకులు



దీక్షలో కూర్చున్న స్థానిక ట్రాన్స్‌పోర్టర్స్

27వ రోజుకు బూడిద దీక్షలు

ఇబ్రహీంపట్నం, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): కాంట్రాక్టర్‌కు ఇచ్చిన బూడిద టెండర్‌ను రద్దు చేయాలని ఎన్టీటీపీఎస్ గేటు సమీపంలో చేపట్టిన నిరసన దీక్షలు బుధవారం 27వ రోజుకు చేరుకుంది. ఎన్టీటీపీఎస్ చీఫ్ ఇంజనీరు పి.శివరామాంజనేయులు ట్రాన్స్‌పోర్టర్స్ ఉచితంగా బూడిద ఇచ్చేందుకు ఇబ్బంది లేదని, కాని కాంట్రాక్టు సంస్థకు ఇచ్చిన టెండర్‌ను రద్దు చేయడం కుదరదని చెప్పారన్నారు. అందుకే మా ఉద్యమాన్ని కొనసాగిస్తున్నామని డాక్టర్ ఎన్టీటీపీఎస్ టిప్పర్, లారీ ఓనర్స్ సొసైటీ అధ్యక్షుడు కోయ వెంకట్రావ్ తెలిపారు. టెండర్‌ను రద్దు చేసే వరకు ఉద్యమాన్ని ఆపేది లేదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సభ్యులు మైలా సైదులు, పాల్గొన్నారు.



విస్సన్నపేటలో నిర్మాణంలో ఉన్న కార్యాలయాన్ని పరిశీలిస్తున్న నాయకులు

టీడీపీ కార్యాలయ నిర్మాణ పనుల పరిశీలన

విస్సన్నపేట: విస్సన్నపేటలో నూతనంగా నిర్మిస్తున్న టీడీపీ కార్యాలయాన్ని బుధవారం నాయకులు పరిశీలించారు. గోదేటి సుబ్రమణ్యేశ్వరరావు(బుడ్డయ్య), కంచి రఘుకిరణ్(బాబి), మండల టీడీపీ అధ్యక్షులు రాయల సుబ్బారావు, పట్టణ అధ్యక్షుడు కొంగల శ్రీనివాసరావు, ఏఎంసీ డైరెక్టర్ రాంబాబు ఉన్నారు.



బాణసంచా విక్రయాలకు స్థలాలు పరిశీలిస్తున్న అధికారులు

నిబంధనలు పాటించాలి

విస్సన్నపేట : బాణసంచా విక్రేతలను నిబంధనలు పాటించాలని తహసీల్దార్ లక్ష్మీకల్యాణి అన్నారు. విస్సన్నపేటలోని మద్యమిల్లు ప్రాంతంలో బాణసంచా విక్రయ దుకాణాలకు స్థలాలను బుధవారం పరిశీలించారు. సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పోలీసు, అగ్నిమాపక శాఖ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

హైస్కూల్‌లో గడ్డిమందు పిచికారీ

మైలవరం రూరల్ : గణపవరం హైస్కూల్ ఆవరణలో పెరిగిన పిచ్చిమొక్కలు, గడ్డి నివారణకు గ్రామ కూటమి నాయకులు గడ్డి మందును బుధవారం పిచికారీ చేశారు. కొన్ని రోజులుగా హైస్కూల్ ఆవరణ మొత్తం పిచ్చిమొక్కలు పెరిగి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను ఉపాధ్యాయులు నాయకుల దృష్టికి తీసుకువెళ్ళడంతో గడ్డి మందు పిచికారీ చేశారు. కూటమి నాయకులు అక్కల రమణారెడ్డి, రమణారెడ్డి, గుణగంటి రాజేష్, జమలయ్య, చిన్ని సాంబ, దాసరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.



వడ్డెర సంఘం నాయకులను సత్కరిస్తున్న సభ్యులు

వడ్డెర కార్యవర్గం

రెడ్డిగూడెం: రెడ్డిగూడెంలోని వడ్డెర సంఘం కమ్యూనిటీ హాలులో బుధవారం మండల వడ్డెర సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా వేముల వెంకట్రావు, గౌరవాధ్యక్షుడిగా దేవళ్ల లక్ష్మీపతి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా దేవళ్ల లక్ష్మీపతి, ప్రధాన కార్యదర్శిగా బత్తుల ఎల్లబాబు, కోశాధికారిగా గుంజి గంగరాజు, ఉపాధ్యక్షులుగా అచ్చి నాగరాజు, ఉప్పుతల గంగరాజు, సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా ఉమ్మడి కృష్ణాజిల్లా వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షుడు బండారు సత్యనారాయణ, నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్ వేముల బాబును నాయకులు సత్కరించారు.

ఆటో డ్రైవర్ పై కేసు

విద్యాధరపురం : వివాహితతో అసభ్యకరంగా మాట్లాడిన ఆటో డ్రైవర్ వెంకటేశ్వరరావుపై బుధవారం పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. రాయనపాడుకు చెందిన వెంకటేశ్వరరావు ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. గత నెల 26న వివాహిత రాయనపాడులోని పుట్టింటి వద్ద నుంచి వెంకటేశ్వరరావు ఆటోలో గొల్లపూడిలోని ఇంటికి బయలుదేరింది. ఆటో దిగి లోపలకి వెళుతుండగా డ్రైవర్ ఆమె ఇంటి గుమ్మం వద్దకు లగేజీ తీసుకుని వెళ్లి ఇంటిలో ఎవరూ లేరా, ఇంటిలో సీసీ కెమెరా ఉందా? అని అడిగాడు. ఆమె నీకు ఎందుకని ప్రశ్నించగా, నువ్వు అంటే నాకిష్టం అంటూ అసభ్యకరంగా మాట్లాడాడు. విషయాన్ని భర్త, ఆమె తల్లికి చెప్పి పోలీసులకు ఫిర్యాదు చేయగా డ్రైవర్ వెంకటేశ్వరరావు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మోదీ ప్రభుత్వ విధానంపై పోరాడదాం

మైలవరం రూరల్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై పోరాడదామని సీపీఎం మండల కార్యదర్శి సీహెచ్ సుధాకర్ అన్నారు. ట్రంప్ సుంకాల వల్ల మన ఉత్పత్తులకు మార్కెట్ తగ్గటం, పరిశ్రమలు, సేవా రంగంపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు. ఫలితంగా ఉద్యోగులు, కార్మికులు వీధినపడతారన్నారు. జీడీపీ వృద్ధిరేటు పూర్తిగా క్షీణిస్తుందన్నారు. అమెరికా తన ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తుందన్నారు. మోదీ, కూటమి ప్రభుత్వాలు ట్రంప్‌కి మోకరిల్లుతున్నాయన్నారు. దీనికి సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు వజ్రాల వెంకటరెడ్డి, జెట్టి వెంకటేశ్వరరావు, కార్యకర్తలు కృష్ణ, పాల్గొన్నారు.

ఆక్రమణలు తొలగిస్తాం

● మున్సిపల్ కమిషనర్ రమ్యకీర్తన

ఇబ్రహీంపట్నం, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): కొండపల్లి మున్సిపాలిటీలోని దామెర్లవారి వీధిలో పురాతన బావిపై అక్రమంగా నిర్మించిన షెడ్డును తొలగించాలని స్థానికులు ఫిర్యాదు మేరకు మున్సిపల్ కమిషనర్ రమ్యకీర్తన బుధవారం పరిశీలించారు. కొందరు ఆకతాయిలు అర్ధరాత్రి వేళల్లో ఆగడాలు పాల్పడుతుండటంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నట్లు స్థానికురాలు శేశెట్టి వాసంతి పీజీఆర్ఎస్‌లో కలెక్టర్‌కు ఆర్జీ పెట్టారు. దానిపై కమిషనర్ మాట్లాడుతూ షెడ్డును తొలగిస్తామన్నారు. దానిని నిర్మించిన వారికి ఒక రోజు గడువు ఇచ్చినట్లు తెలిపారు. అలాగే డ్రెయినేజీపై ఆక్రమణలు తొలగిస్తామన్నారు. ఆక్రమణదారులకు నోటీసులు జారీ చేస్తున్నట్లు తెలిపారు. మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



దామెర్ల వారి వీధిలో బావిపై కట్టిన అక్రమ కట్టడాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ బి.రమ్యకీర్తన

జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు ప్రయోజనం

● ఆర్డీవో కె.మాధురి



సదస్సులో ప్రసంగిస్తున్న ఆర్డీవో కె.మాధురి

తిరువూరు, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): జీఎస్టీ తగ్గింపుతో వివిధ రంగాల్లో ధరలు తగ్గి, ప్రజలపై ఆర్థికభారం ప్రభుత్వం తొలగించిందని ఆర్డీవో కె.మాధురి అన్నారు. ప్రజలు జీఎస్టీ తగ్గింపుతో ఏఏ రంగాల్లో ధరలు తగ్గయో అవగాహన పెంచుకోవాలని సూచించారు. బుధవారం జీఎస్టీ తగ్గిపుపై ఎంపీడీవో కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. టూరిజం, హస్పిటాలిటిలో, తెచ్చిన జీఎస్టీ సంస్కరణలు, సరళతరం చేసిన పర్యాటక సంస్కరణలు , లగ్జరీ, బడ్జెట్ హోటల్స్‌లో తగ్గిన బిల్లులు తదితర అంశాలు వివరించారు. సదస్సులో ఎంపీపీ భారతి, ఎంపీడీవో రవిబాబు పాల్గొన్నారు.

అక్రమణలు తొలగించాలని ఆందోళన

ఎ.కొండూరు, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను క్రీడకారులుగా తీర్చిదిద్దడానికి దాతలు ఆటస్థలానికి ఇచ్చిన స్థలం అక్రమణలకు గురైంది. వాటిని తొలగించాలని ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో బుధవారం కంభంపాడు జడ్పీ స్కూల్ ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి చిమట వెంకటేశ్వరావు మాట్లాడుతూ దాతలు 4.76సెంట్ల భూమిని ఆట స్థలానికి కేటాయిస్తే కన్ను వేసిన రియల్ ఎస్టేట్ వ్యాపార్లు తమ భూమికి దారి కోసం దసరా సెలవుల్లో అక్రమించి సీసీ రోడ్డు వేశారని ఆరోపించారు. ఈ రోడ్డు నిర్మాణంతో ఆట స్థలం రెండు ముక్కలుగా విడిపోయి విద్యార్థులు ఆడుకోవటానికి ఇబ్బందిగా మారింది. జిల్లా ఉన్నతాధికార్లు దానిపై దృష్టి సారించి తక్షణం అక్రమణలు తొలగించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులతో కలసి పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు పెద్దబాబు, గణేష్, చెన్నారావు, శ్రీనివాసరావు, జ్యోతి, వైష్ణవి, అవినాష్, వివేక్ పాల్గొన్నారు.



కంభంపాడు జడ్పీ స్కూల్ ముందు ఆందోళన చేస్తున్న విద్యార్థులు

యూపీహెచ్‌సీ భవన నిర్మాణంపై
సమగ్ర విచారణ జరిపించాలి



కమిషనర్‌కు వినతిపత్రం అందిస్తున్న వైస్‌చైర్‌పర్సన్ గుమ్మ వెంకటేశ్వరి, వైసీపీ కౌన్సిలర్లు

తిరువూరు, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): అర్బన్ ప్రైమరీహెల్త్ సెంటర్ భవన నిర్మాణంపై సమగ్ర విచారణ జరిపించాలని మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ గుమ్మ వెంకటేశ్వరి బుధవారం కమిషనర్ కె.మనోజ్‌కు వినతిపత్రం అందించారు. 2021లో రూ.80 లక్షలతో చేపట్టిన భవన నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించలేదన్నారు. అందువల్లే అది ప్రారంభం కాకముందే గోడలు నెర్రలిచ్చాయిని ఆరోపించారు. తిరిగి ఈ భవన నిర్మాణానికి నిధుల కేటాయింపుపై కౌన్సిల్ అభ్యతరం వ్యక్తంచేసినట్టు తెలిపారు. పూర్తిస్థాయిలో విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. కౌన్సిలర్లు తంగిరాల వెంకటరెడ్డి, పరసా శ్రీనివాసరావు, కోఆప్షన్ సభ్యుడు ఏరువ ప్రకాష్‌రెడ్డి కమిషనర్‌ను కలిశారు.

జోగి రమేష్‌ను బీసీలు క్షమించరు

● పటాపంచల నరసింహారావు

మైలవరం, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): జోగి రమేష్‌ను బీసీలు క్షమించరని నియోజవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు పటాపంచల నరసింహారావు అన్నారు. పట్టణ టీడీపీ కార్యాలయంలో బుధవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ జే బ్రాండ్లు అమ్ముకొని కోట్లు గడించి, విషపూరితమైన మద్యాన్ని ప్రజలకు విక్రయించి వారి ప్రాణాలు బలి తీసుకుంది మీ వైసీపీ ప్రభుత్వ కాదా అని జోగి రమేష్‌ను ప్రశ్నించారు. సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే వసంతలను విమర్శిస్తే బీసీలైనా మేము క్షమించమన్నారు. కార్యక్రమంలో బీసీ సెల్ కార్యదర్శి గురజాల లక్ష్మి ప్రసాద్, నాగరాజు గౌడ్, కొనకాల తిరుపతిరావు, నరసింహారావు, మట్ట ఏడుకొండలు పాల్గొన్నారు.

రెడ్డిగూడెం: నకిలీ మద్యం వ్యాపారంలో సూత్రధారి, పాత్రధారి మాజీమంత్రి జోగి రమేష్‌పై విచారణ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని రెడ్డిగూడెం టీడీపీ సీనియర్ నాయకులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి, జానలపాటి వేణుగోపాలరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం రెడ్డిగూడెం టీడీపీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ కల్లు, సారా, నకిలీ లిక్కర్ సిండికెట్లతోపాటు అగ్రిగోల్డ్ భూములు, బూడిద వ్యాపారాలు అన్నిటికీ నేతృత్వం వహించింది జోగి రమేష్ అన్నారు. కార్యక్రమంలో పైడిమర్ల కిరణ్‌కుమార్‌రెడ్డి, చాట్ల చందా, ఉయ్యూరు సుబ్బారెడ్డి, మల్లాది పోతురాజు, వెంకట్రావు పాల్గొన్నారు.

మైలవరం: అక్రమాలకు, అడ్డగోలు దందాలకు జోగి రమేష్ నిలువెత్తు రూపమని టీడీపీ నేతలు విమర్శించారు. పట్టణ పార్టీ కార్యాలయంలో బుధవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ కూటమిపై బురద చల్లించేందుకు పక్కా పథకం రచించినా జోగి రమేష్ వ్యూహ రచన అద్దేపల్లి జనార్ధన్ విడుదల చేసిన వీడియోతో బట్టబయలు అయ్యిందన్నారు. దొంగే దొంగన్నట్లుగా జోగి వ్యవహరించారన్నారు. నకిలీ మద్యం కేసులో జోగి రమేష్‌ను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ శ్రేణులు

టీడీపీకి వెంకటేశ్వరరావు రాజీనామా

విస్సన్నపేట, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): తాతకుంట్ల సీనియర్ టీడీపీ నాయకులు, మాజీ సర్పంచ్ ఎన్.టి.వెంకటేశ్వరరావు టీడీపీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తాతకుంట్లలోని ఆయన నివాసంలో బుధవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ పార్టీ కోసం కోట్లాది రూపాయలు తన సొంతనిధులు ఖర్చు చేశానని, ఏనాడూ పార్టీ నుంచి ఏమి ఆశించలేదన్నారు. తనను మానసికంగా, ఆర్థికంగా అవమానాలకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలోని కొన్ని చీడ పురుగులు ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ఆరోపించారు. విషయం తెలుసుకున్న నియోజకవర్గ టీడీపీ అబ్జర్వర్ సుఖవాసి శ్రీనివాసరావు వెంకటేశ్వరరావుతో ఫోన్‌లో మాట్లాడారు. తొందరపాటు నిర్ణయం తీసుకోవద్దన్నారు. టీడీపీ సీనియర్ నాయకులు నెక్కలపు వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, కవులూరి రాజా, బుడ్డయ్య, మండల పార్టీ అధ్యక్షులు సుబ్బారావు తదితరులు వెంకటేశ్వరరావుకు నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. వెంకటేశ్వరరావుకు పలువురు మద్దతు ప్రకటించారు.

బీసీ హక్కుల సాధన లక్ష్యంతో ఉద్యమించాలి

తిరువూరు: బీసీ హక్కుల సాధన లక్ష్యంగా సంఘటితంగా ఉద్యమించాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు అన్నారు. పట్టణంలో బుధవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ, బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం, చట్టసభలో, స్థానిక సంస్థల్లో బీసీ జనాభా ప్రకారం రిజర్వేషన్ కల్పించాలని కోరారు. సమగ్ర కులగణన జరిపి రిజర్వేషన్ల ప్రక్రియపూర్తిచేసి ఏబీసీడీగా వర్గీకరించిన తరువాతే స్థానిక ఎన్నికలకు వెళ్లాలన్నారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మేకా వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జి తహసీల్దార్‌గా నాగమణి

తిరువూరు,అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): తిరువూరు తహసీల్దార్‌గా కార్యాలయం డిప్యూటితహసీల్దార్ వై.నాగమణి ఇన్‌చార్జి బాధ్యతలు, రెవెన్యూ ఉన్నాతాధికారులు బుధవారం ఉత్తర్యూలు జారిచేశారు. ప్రస్తుత తహసీల్దార్ ఉదయ భాస్కరరావు ఆనారోగ్యంతో సెలవుపై వెళ్లడంతో, డీటీకీ ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు.

ఎక్సైజ్ సురక్షయాప్‌తో కల్తీ మద్యం గుర్తింపు

తిరువూరు: కల్తీ మద్యాన్ని కట్టడి చేసేందుకు ఎక్సైజ్‌శాఖ ఎక్సైజ్ సురక్ష యాప్‌ను రూపొందించిందని ఎక్సైజ్ సీఐ డాక్టర్ నిక్సన్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ యాప్‌ను పోన్లులో డౌన్‌లోడ్ చేసుకొని, నాణ్యమైన మద్యాన్ని కొనుగోలు చేయాలన్నా రు. ఈ యాప్‌ను వినియోగదాలు వినియోగించుకోవాలని సీఐ సూచించారు.

కరాటేలో సెయింట్ ఆన్స్ విద్యార్థుల ప్రతిభ

తిరువూరు: తమిళనాడు రాష్ట్రం చెన్నైలో ఇండియన్ కరాటే ఒలింపియాడ్ నిర్వహించిన పోటీల్లో సెయింట్‌ఆన్స్ స్కూల్ విద్యార్థులు ఓవరాల్ చాంపియన్‌షిప్ సాధించినట్లు కోచ్ నాగేశ్వరరావు బుధవారం తెలిపాడు. సిరాజ్, అక్షయ, వశీకర్, సాత్విక్, తనీష్ ఓవరాల్ చాపింయన్‌షిప్ సాధించారు. వీరిని స్కూల్ ప్రిన్సిపాల్ జోత్స్న, లీయ, మెర్సీ అభినందించారు.

వాటర్‌ప్లాంట్‌కు మరమ్మతులు చేయాలి

ఎ.కొండూరు: రామచంద్రాపురంలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెట్ 2018లో తాగు నీటి కోసం రూ.13 లక్షలతో వాటర్‌ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. ప్లాంట్ పది రోజుల క్రితం మరమ్మతులకు గురైంది. నిర్వహణ చేపట్టాల్సిన పంచాయతీ పట్టించుకోకపోటంతో తాగు నీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దానికి మరమ్మతులు చేయాలని జనసేన పార్టీ నేతలు రవీంద్ర, శివకృష్ణ ఆ ఎంపీడీవో శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు.



'ఎక్సైజ్ సురక్ష యాప్'ను వినియోగించుకోండి

కంచికచర్లరూరల్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : కల్తీ మద్యంను నిర్మూలించేందుకు ఎక్సైజ్ శాఖ ప్రవేశపెట్టిన 'ఎక్సైజ్ సురక్ష యాప్'ను ప్రజలందరూ వినియోగించుకోవాలని కంచికచర్ల ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ అప్రాపునిషా బేగం తెలిపారు. ఆండ్రాయిడ్ ఫోన్‌లో ప్లే స్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకొని ప్రతి ఒక మద్యం సీసా కల్తీయా, అసలైనదా? అని తనిఖీ చేసుకోవచ్చున్నారు. ఈ యాప్‌లో లిక్కర్ సీసాలు మాత్రమే స్కాన్ చేసుకోవచ్చని, బీర్ సీసాల విషయంలో ఈ యాప్ ఉపయోగపడదన్నారు. బీరు సీసాలు కల్తీ చేయుటం, సొంతంగా తయారు చేయుటం అంత ఈజీ కాదన్నారు.



ఆర్‌బీకేల ప్రతినిధులకు మార్గదర్శకాలు వివరిస్తున్న ఏడీఏ భవానీ, ఏవో వరలక్ష్మి

జగ్గయ్యపేటలో 22 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం 17న

జగ్గయ్యపేట, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం మార్గదర్శకాలను ప్రకటించిందని, వ్యవసాయ సబ్ డివిజన్‌లో 22 ధాన్యం కొనుగోలు కేంద్రాలను 17న ప్రారంభిస్తున్నట్టు జగ్గయ్యపేట ఏడీఏ దుర్గాభవాని చెప్పారు. మార్గదర్శకాలపై రైతు సేవా కేంద్రాల ప్రతినిధులకు, సొసైటీ సెక్రటరీలకు బుధవారం తన కార్యాలయంలో అవగాహన కల్పించారు. ఏ గ్రేడ్ రకం ధాన్యానికి రూ.2389లు, సాధారణ రకాలకు రూ.2369లు మద్దతు ధర ప్రకటించిందని, రైతులు పంట కోత తేదీ, వేసిన ధాన్యం రకాన్ని, విక్రయించాల్సిన పరిమాణం షెడ్యూల్ సిద్ధం చేసుకునేలా అవగాహన కల్పించి రైతు సేవా కేంద్రాల్లో నమోదు చేయించుకోవాలని, లేదా నేరుగా వాట్సాప్ 9552300009 నెంబర్ ద్వారా షెడ్యూల్ తెలియజేయవచ్చని చెప్పారు. షెడ్యూలింగ్ అయిన తర్వాతనే సంచులు వస్తాయని, సంచులు, హమాలీ ఖర్చులు, రవాణా ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందని, ట్రక్ షీట్ వచ్చాక ఆన్‌లైన్ పద్ధతిలో రైతులు ధాన్యం తీసుకుని మిల్లుకు వెళ్లాల్సి ఉంటుందని, రైతులు తమ వాహనానికి జీపీఎస్ తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుందని చెప్పారు.

ఘనంగా అబ్దుల్ కలాం జయంతి



కలాం చిత్రపటం వద్ద అంజలి ఘటిస్తున్న ఎమ్మెల్యే తాతయ్య తదితరులు



మాట్లాడుతున్న మిక్ కళాశాల ప్రిన్సిపాల్ వంశీకిరణ్



నందిగామ గ్రంథాలయంలో నివాళులర్పిస్తున్న విద్యార్థులు, గ్రంథాలయ అధికారి

జగ్గయ్యపేట, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతిని పట్టణంలో పలు రాజకీయ పార్టీలు బుధవారం ఘనంగా నిర్వహించాయి. ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, కట్టా నరసింహారావు, పారిశ్రామికవేత్త కోట పురుషోత్తం, తాటి రామారావు, మైనేని రాధాకృష్ణ, ఎం.శ్రీకాంత్ తదితరులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో.. వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్, మాజీ ఏఎంసీ చైర్మన్ మానేపల్లి నాగ బ్రహ్మం, చారుగుండ్ల కొండాలు ఎన్టీఆర్ సర్కిల్‌లో కలాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మాజీ కేడీసీసీ బ్యాంకు చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, ఫిరోజ్‌ఖాన్, నంబూరి రవి, తదితరులు కలాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

● **కంచికచర్ల :** మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా బుధవారం స్థానిక మిక్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇన్‌స్టిట్యూట్ ఇన్నోవేషన్ కౌన్సిల్ (ఐఐసీ) ఆధ్వర్యంలో ఇన్నోవేషన్ డేను ఘనంగా నిర్వహించారు. ఇన్నోవేషన్ ప్రాముఖ్యత గురించి, అబ్దుల్ కలాం మహోన్నత ప్రయోగాలు, దేశం గర్వించదగిన ప్రముఖ శాస్త్రవేత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.వంశీ కిరణ్, సీఈవో డి.పాండు రంగారావు, మేనేజ్‌మెంట్ మెంబర్ ఎం.సుహాస్, ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ సీహెచ్ పుల్లారావు, తదితరులు పాల్గొన్నారు.

● **పెనుగంచిప్రోలు :** పెనుగంచిప్రోలులోని ఎస్ఎస్‌పీఎం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని హెచ్‌ఎం నక్కా బాబురావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. జాతీయ ఉపాధ్యాయ సేవా వ్యవస్థాపక అధ్యక్షుడు డెమొక్రటిక్ పీఆ ర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు డి.శ్రీను ఆధ్వర్యంలో సైన్స్ ఉపాధ్యాయలను జూనియర్ సైంటిస్టుల పేరుతో విద్యార్థులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ముక్కా సత్యనారాయణ, వేగినేటి రమణ, నల్లూరి పద్మ, ముండ్లపాటి స్వాతి, శిల్ప, కరుణ, భారతి, తదితరులు పాల్గొన్నారు.

● **వత్సవాయి :** వత్సవాయిలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలో అబ్దుల్ కలాం జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమాల్లో పలువురు ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

● **నందిగామ రూరల్ :** భారత మాజీ రాష్ట్రపతి, శాస్త్రవేత్త ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని పట్టణంలోని గ్రంథాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా కలాం చిత్రపటానికి గ్రంథాలయ అధికారి రామచంద్రుడు, విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా బీజేపీ, టీడీపీ కార్యాలయాలలో కలాం జయంతిని ఘనంగా నిర్వహించారు.

స్నేహమంటే ఇదేరా..

▸ దివ్యాంగ బాల్య స్నేహితుడికి ఫైర్ ఆఫీసర్ ఔదార్యం



బాల్య స్నేహితుడికి పంపించేందుకు సిద్ధం చేసిన వాహనంతో ఫైరాఫీసర్ శ్రీనివాస్

జగ్గయ్యపేట, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): బాల్యంలో తనతో పాటు చదువు కున్న దివ్యాంగుడైన మిత్రుడి ఇబ్బందులకు చలించిన జగ్గయ్యపేట ఫైరాఫీసర్ శ్రీనివాసరావు బ్యాటరీ మోటారు సైకిల్‌ను పంపించి స్నేహమంటే ఇదేరా అంటూ చాటి చెప్పారు. ఏలూరు రూరల్‌కు చెందిన బాల్య స్నేహితుడు ఎన్వీ రంగా రావును ఇటీవల స్వగ్రామానికి వెళ్లినపుడు వాహనం లేక అతడు పడుతున్న ఇబ్బందులను గమనించాడు. తనకు బ్యాటరీ సైకిల్ ఉంటే ఉపాధి కలుగుతుందని చెప్పటంతో వాసవీ సేవా సమితి నేత కాకరపర్తి సోమేశ్వరరావు ద్వారా నియోజకవర్గ దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఉమా మహేశ్వరరావు ద్వారా స్వచ్ఛంద సంస్థ ద్వారా తెప్పించారు. ఆ వాహనాన్ని ఫైరాఫీసర్ బుధవారం తన సొంత ఖర్చులతో ఏలూరుకు పంపించారు. వాహనాన్ని అందుకున్న మిత్రుడు రంగారావు ఆనందానికి అవదుల్లేకుండా పోయాయి. రూ.40 వేలు విలువ చేసే బ్యాటరీ సైకిల్‌ను పంపటంతో మిత్రుడు శ్రీనివాస్, సోమేశ్వరావు, ఉమామహేశ్వరరావుకు ఫోన్ చేసి కృతజ్ఞతలు తెలిపారు.

వాగ్దేవిలో ఉచిత వైద్య శిబిరం

▸ 250 మంది విద్యార్థులకు కళ్లజోళ్ల పంపిణీ



కళ్లజోళ్లు అందుకున్న విద్యార్థినులతో కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం, పౌండేషన్ చైర్మన్ టీడీ జనార్దన్ తదితరులు

జగ్గయ్యపేట, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో వాగ్దేవి కళాశాలలో 1350 మంది విద్యార్థినీ విద్యార్థులకు జయప్రద పౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 255 మందికి కళ్లజోళ్లు అవసరమని గుర్తించారు. వారికి బుధవారం కళ్లజోళ్లను పౌండేషన్ చైర్మన్ టీడీ జనార్ధన్, కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం, ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్యతో కలిసి పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా తల్లిదండ్రులు లేని శ్రీవాణి, జయశ్రీలకు పౌండేషన్ నుంచి రూ.10వేల చొప్పున అందజేశారు. రక్తహీనత సమస్య ఎక్కువగా ఉన్నందున రెండు నెలలకు ఒకసారి పరీక్షలు చేయించి, అవసరమైన మందులు అందజేస్తామని పౌండేషన్ చైర్మన్ జనార్ధన్ తెలిపారు. కార్యక్రమంలో చెరుకూరి చాముండేశ్వరి, ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు బాలగంగాధర్ తిలక్, అసెంబ్లీ కన్వీనర్ మన్నె శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

పెనుగంచిప్రోలు, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ముండ్లపాడు గ్రామానికి చెందిన ఈఊరి భారతికి రూ.1,20,000, గుత్తా శ్రీనివాసరావుకు 40 వేల రూపాయలు చొప్పున మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను జనసేన జిల్లా పార్టీ అధ్యక్షుడు సామినేని ఉదయభాను బుధవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గూడపాటి లావణ్య, వైస్ ఎంపీపీ గుంటుపల్లి వాసు, జనసేన ప్రముఖులు కూచి విష్ణు, గూడపాటి చెన్న కేశవులు తదితరులు పాల్గొన్నారు.

పత్తికి మద్దతు ధర ప్రకటించాలి



పత్తి పంటను పరిశీలిస్తున్న వామపక్ష పార్టీల రైతు సంఘ నాయకులు

నందిగామ రూరల్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): పత్తికి క్వింటాకు రూ.10వేలు మద్దతు ధర ప్రకటించి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్నీడి యలమందరావు పేర్కొన్నారు. మండలంలోని మాగల్లు, జొన్నలగడ్డ, పల్లగిరి, రామిరెడ్డిపల్లి గ్రామాల్లోని పత్తి పంటను వామపక్ష పార్టీల, రైతు సంఘ నాయకులు బుధవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ అతివృష్టి వల్ల పత్తి పంట దెబ్బ తినటంతో రైతు నష్ట పోతున్నారన్నారు. సీసీఐ కొనుగోలు కేంద్రాల ద్వారా క్వింటా రూ. 10 వేల ధరకు పత్తిని కొనుగోలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చుం డూరు సుబ్బారావు, శ్రీనివాసరావు, రైతులు పాల్గొన్నారు.

పత్తి కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి : తన్నీరు

● **జగ్గయ్యపేట :** నియోజకవర్గంలో 20వేల ఎకరాల్లో పత్తి సాగు చేసిన రైతుల గిట్టుబాటు ధరలేక ఇబ్బందులు పడుతున్నారని పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి కనీస మద్దతు ధర రూ.8110లకు కొనుగోలు చేయాలని మాజీ కేడీసీసీ బ్యాంకు చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల ఈ ఏడాది ఎకరానికి 2-3 క్వింటాళ్లకు మించి అవ్వటం లేదని కనీస ఖర్చులు కూడా రావని ఆవేదన వ్యక్తం చేశారు. పఠాన్ ఫిరోజ్‌ఖాన్, నంబూరి రవి, మోరె దుర్గా ప్రసాద్, పీ.లక్ష్మీత్రివేణి తదితరులు పాల్గొన్నారు.

ట్రై సైకిల్, కృత్రిమ కాలు అందజేత

జగ్గయ్యపేట, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): గండ్రాయి గ్రామానికి చెందిన పసుపులేటి వెంకటేశ్వర్లుకు ట్రైసైకిల్‌ను, జల్లు విజయరావుకు కృత్రిమ కాలును బుధవారం ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య చేతుల మీదగా నియోజకవర్గ దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు వి.ఉమామహేశ్వరరావు పంపిణీ చేయించారు. కట్టా నరసింహారావు, మేడూరి రాజేష్‌లు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

జగ్గయ్యపేట, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): జేఆర్సీ కళాశాల ఆవరణలో సైబర్ నేరాలపై సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అవగాహన సదస్సు బుధవారం జరిగింది. జగ్గయ్యపేట ఎస్సైలు జి.రాజు, శంకర్ నాయక్, ప్రిన్సిపాల్స్ కె.ఎన్.రమేష్. పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

పెనుగంచిప్రోలు, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ముండ్లపాడు విజయ డెయిరీ పాలకేంద్ర సభ్యురాలు జంగాల వెంకట నరసమ్మ ఇటీవల మృతి చెందారు. వెంకట నరసమ్మ కుటుంబ సభ్యులకు విజయ డైరీ జిల్లా కేంద్రం నుండి మంజూరు చేసిన 50 వేల రూపాయల చెక్కును బుధవారం సంఘం చైర్మన్ కొత్తపల్లి రామనాథం, వైస్ ఎంపీపీ గుంటుపల్లి వాసు అందజేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ నరేం ద్ర, సూపర్వైజర్ నరసింహారావు , రామకృష్ణ, కోటి బాబు, పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

ప్రతిభావంతుడు 'గుజ్జర్లపూడి'కి అభినందనలు



చెన్నకేశవులుని అభినందిస్తున్న తంగిరాల సౌమ్య

కంచికచర్ల రూరల్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : అల్ ఇండియా చెస్ ఫెడరేషన్ ద్వారా మహారాష్ట్ర అహల్యా నగర్‌లో నిర్వహించిన సీనియర్ నేషనల్ ఆర్బిటర్ సెమినార్ ఎగ్జామ్ నేషనల్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన గుజ్జర్లపూడి చెన్నకేశవులుని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అభినందించారు. నియోజక వర్గ పరిధిలో ఆల్ ఇండియా చెస్ ఫెడరేషన్ నుంచి సీనియర్ నేషనల్ ఆర్బిటర్ అవార్డును చెన్నకేశవులు సాధించడం తనకు ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. గ్రామస్థాయి నుంచి కూడా చెస్ చాంపియన్లు తయారవ్వడానికి చెన్నకేశవులు మంచి ఉదహరణ అని అన్నారు.

పాఠశాలకు కంప్యూటర్ వితరణ

వత్సవాయి, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): పోలంపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలకు గ్రామ సీపీఎం నాయకుడు సీ.హెచ్ చంద్రశేఖర్‌రావు రూ.30 వేల విలువగల కంప్యూటర్‌ను విద్యార్థులకు అందించి ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈకార్యక్రమంలో హెచ్.ఎం జ్యోతి, రమేష్, చిరంజీవి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మట్టి ఖర్చులకు రూ.10 వేలు సాయం

వత్సవాయి, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): పాల సొసైటీ సభ్యుడు నల్లమోతు సత్యనారాయణ అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన మట్టి ఖర్చుల నిమిత్తం పాల సొసైటీ నుంచి రూ.10 వేలు మంజూరయ్యాయి. ఆ చెక్కును సొసైటీ అధ్యక్షుడు బొల్లం పురుషోత్తం అందించారు. ఈకార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షుడు మన్నెం నారాయణ, మాజీ సర్పంచ్ కె.పాండు రంగారావు, సీఈవో వి.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

ఐతవరంలో పారిశుధ్య పనుల పరిశీలన

నందిగామ రూరల్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఐతవరం గ్రామంలో నిర్వహిస్తున్న పారిశుధ్య పనులను డిప్యూటీ ఎంపీడీవో నామేశ్వరరావు బుధవారం పరిశీలించారు. అంటువ్యాధులు ప్రబలకుండా గ్రామాలలో పారిశుధ్య పనులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి జీవనజ్యోతి, తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కలిగిస్తున్న గ్రంథాలయ అధికారి రామచంద్రుడు

జీఎస్టీ నూతన విధానంపై అవగాహన

నందిగామ రూరల్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): జీఎస్టీ నూతన విధానం వల్ల పేద మధ్యతరగతి ప్రజలకు మేలు కలుగుతుందని గ్రంథాలయ అధికారి రామచంద్రుడు పేర్కొన్నారు. జీఎస్టీ నూతన విధానంపై బుధవారం గ్రంథాలయంలో విద్యార్థులు, పాఠకులకు అవగాహన కలిగించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థుల పుస్తకాలు, జామెట్రీ బాక్సులు, తదితరాలపై జీఎస్టీని పూర్తిగా తొలగించటం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని సూచించారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వృద్ధురాలి మృతి

కంచికచర్లరూరల్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఒక వృద్ధురాలు అక్కడికక్కడే మృతి చెందింది. ఈ సంఘటన మండల కేం ద్రమైన కంచికచర్ల బైపాస్‌లో బుధవారం చోటు చేసుకుంది. కంచికచర్ల ఎస్సై విశ్వనాథ్ అందించిన వివరాల ప్రకారం బుధవారం కంచికచర్ల శివసాయి క్షేత్రం వద్ద 65వ నెంబర్ జాతీయ రహదారిపై రోడ్డు దాటుతున్న కంచికచర్లకు చెందిన కూరపాటి సరస్వతి (65) అనే వృద్ధురాలిని విజయవాడ వైపు వెళ్తున్న గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. ఈప్రమాదంలో తలకు బలమైన గాయాలతో సర స్వతి అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ఘటనపై మృతురాలి కుమారుడు శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా ఎస్సై విశ్వనాథ్ తెలిపారు.



విరాళం అందజేస్తున్న దాత మహంకాళి నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు

మఠం శివాలయం నిర్మాణానికి విరివిగా విరాళాలు

జగ్గయ్యపేట, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో పాలేటి ఒడ్డున నిర్మిస్తున్న మఠం శివాలయం పునర్నిర్మాణానికి ప్రముఖ వ్యాపారి మహంకాళి నాగేశ్వరరావు, రవితేజలు రూ.51వేలు, ద్రోనాద్రి కృష్ణమోహన్, సుశీల రూ.11,116, ఓర్సు ఎల్లయ్య దంపతులు రూ.11,116 విరాళాన్ని ట్రస్టు సభ్యులకు అందజేశారు. వారికి స్వామి ప్రసాదాన్ని అందజేశారు.

గూగుల్ ఏఐ సెంటర్ రాష్ట్రానికి తీసుకురావడంలో
చంద్రబాబు, లోకేష్ కృషి అమోఘం : తాతయ్య

జగ్గయ్యపేట, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నంలో గూగుల్ ఏఐ సెంటర్ రాష్ట్రానికి తీసుకురావటంలో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌లు చేసిన కృషికి ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య హర్షం వ్యక్తం చేశారు. బుధవారం తాతయ్య తన నివాసంలో విలేకర్లతో మాట్లాడుతూ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు రావటానికి కూటమి ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుంచి ప్రయత్నాలు చేస్తూ కేంద్ర విధానాలలో సవరణలు తీసుకువచ్చి సఫలమయ్యారని ప్రశంసించారు.